తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
01 మే 2025
సంపుటి : 2
సంచిక : 294
పేజీలు : 12
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

**అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి**

హైదరాబాద్,ఏప్రిల్30(తరంగాలు) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణా రావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ



కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

## కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

### కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం- కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు



హైదరాబాద్,ఏప్రిల్30 (తరంగాలు) కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబి నెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు దిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైం దని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తు న్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణనలో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

## కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

- కాంగ్రెస్ ఏనాడూ నిర్వహించలేక పోయింది
- మోదీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు
- కేంద్రమంత్రి బండి సంజయ్




హైదరాబాద్,ఏప్రిల్30 (తరంగాలు)
దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు– కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందని.. తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందని వివరించారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదుని.. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ, కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్దతిలో కులగణన నిర్వహించనే లేదు.

## డిగ్రీలు వస్తున్నా... స్కిల్స్ ఉండడం లేదు

- అందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం
- న్యాక్ కార్యక్రమలో మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్30(తరంగాలు) ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉండటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ లోబుదవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీ÷–న్ ను, సోలార్ రూఫ్ టాప్, స్పేస్ అకాడమీ డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగుమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ– శిక్షణ ఇస్తుందన్నారు. స్కీల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మెస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తు న్నామని కోమటిరెడ్డి అన్నారు.

## వైభవంగా దేవినేని కుమారుడి వివాహం



**వధూవరులను ఆశీర్వదించిన రేవంత్**

(తరంగాలు) విజయవాడ,ఏప్రిల్30 తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడులో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తో పాటు– తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. నూతన వధూవరులు నిహార్, సాయి నర్మదలను వారు ఆశీర్వదించారు.
తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి స్వాగతం పలికారు. రేవంత్, మంత్రి నారా లోకేశ్ కలిసి వివాహ వేడుక వద్దకు వచ్చారు.

# వ్యసనం అనర్థ హేతువు

తిరు మల,ఏప్రిల్30 సోమరిని ఎవ్వ రూ ఏమీ చేయలేరు. కష్టపడే తత్వం లేని వారిని దేవుడు కూడా ఆదు కోలేడు. ఎవరో వస్తారని ఏదో చేసా_ని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే- వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా చేయగలిగిందేమీ ఉండదు.

## ఎండాకాలంలో జాగ్రత్తలు అవసరం

### ప్రజలకు వైద్యుల సూచన




ఆదిలాబాద్,ఏప్రిల్30 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అయితే అకాల వర్షాలతో కొంత తగ్గినా మేలో ఎండలు మండిపో నున్నాయి. రానున్న రోజుల్లో పగటి ఉష్ణోగ్రతల స్థాయి పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఇటీవలి ఎండలకే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో బయటకు రావడానికే జంకుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిని, ఓఆర్ఎస్ ద్రావకాన్ని, మజ్జిగను అధిక మోతాదులో తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటోంది. ఎండలతో పాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండటంతో ఉదయం 11 గంటల తర్వాత ప్రధాన రహదారిపై ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంది. భానుడి ప్రతాపానికి రహదారులపై జన సంచారం లేక నిర్మానుష్యంగా మారింది. చిన్న చిన్న పనిచేసే కార్మికులు వేడికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలను సేవిస్తున్నారు. ఇళ్లల్లో శీతల యంత్రాలు, కూలర్ల వినియోగం విపరీతంగా పెరిగింది.

## కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మకాలు

### సమస్యలు రాకుండా చూడాలి

కామారెడ్డి,ఏప్రిల్30 ఎన్నో కష్టాలు పడి పంట పండించిన రైతుకు గిట్టుబాటు, మద్ధతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మార్కెట్‌కు సరుకు తెచ్చే రైతుకు ఏలాంటి కష్టం కలుగకుండా చూడాలని, కొనుగోళ్లలో జాప్యం లేకుండా, హమాలీల సమస్య రాకుండా చూడాలని అన్నారు. రైతు నుంచి సరుకులు కొనుగోలు చేసిన 24గంటల్లో బస్తాలను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంటలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. మార్కెట్ యార్డుకు వచ్చే ఏ ఒక్క రైతుకూ నష్టం వాటిల్లకుండా మద్ధతు ధర లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. తద్వారా రైతులకు ప్రభుత్వ మద్దతు, గిట్టుబాటు అందుతుందన్నారు.తేమ సాకుతో కొనుగోలు నిరాకరించవద్దని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్లు రైతులకు తప్పనిసరి తక్‌పట్టీలు ఇచ్చే విధంగా చూడాలని, ప్రతీ కొనుగోలు నిబంధనల ప్రకారం జరగకుంటే కమిషన్ ఏజెంట్లకు నోటీసులు ఇవ్వాలని అన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేధింపులు

గుంటూరు,ఏప్రిల్30గ్రామ పంచాయతీల్లో అనేక ఏళ్ల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గ్రామాల్లో రోడ్లు శుభ్రం చేయటం, మలినాలు తొలగించటం, మంచినీటి సరఫరా, వీధి దీపాల రిపేర్లు తదితర విభాల్లో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న వర్కర్లను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని యూనియన్ నాయకులు అన్నారు. ఏనాటికైనా తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ అవుతాయని ఆశగా ఉన్న వారికి ప్రతి ఏటా నిరాశే ఎదురవుతుందన్నారు. మేడే రోజు ఘనంగా ఉపన్యాసాలు ఇస్తున్న నాయకులు కార్మికులను మాత్రంపట్టించుకోవడం లేదన్నారు. పాలకపార్టీలు ఎన్నికల్లో రెగ్యులరైజ్ చేస్తామని వాగ్ధానం చేసి ఎన్నికల తర్వాత హామీలు గాలికొది లేస్తున్నారని విమర్శించారు.

నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని, కరెంటు బిల్లులు పెరుగుతున్నాయని, కానీ వర్కర్ల వేతనాలు మాత్రం పెరగట్లేదన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ పంచాయతీ కార్మికులకు అభద్రత లేకుండా చర్యలు తీసుకోవాలనిజిల్లాల కలెక్టర్లు, డిపిఓలకు ఆదేశాలు ఇచ్చినా ఇప్పటి వరకూ అవి ఆచరణ రూపం దాల్చలేదన్నారు. జిల్లాలో బకాయి వేతనాలు ఒకేసారి ఇవ్వట్లేదన్నారు. కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనియోడల పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు.

# బంకర్‌లో దాక్కున్న ఉగ్రవాది హఫీద్ సయీద్

**భారీగా భద్రత కల్పించిన పాక్ ప్రభుత్వం**



ఇస్లామాబాద్,ఏప్రిల్30 భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, లష్కరే తోయిబా చీఫ్, ముంబై దాడుల సూత్రధారి హఫీజ్ సయీద్‌కి పాకస్తాన్ భారీ ఎత్తున భద్రత కల్పిస్తోంది. తన ఇంట్లోనే ఉన్న బంకర్లో అతను దాక్కున్నాడు. అతనికి ప్రభుత్వం కూడా భారీగా భద్రత కల్పించింది. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడింది లష్కరే ప్రాక్సీ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాదులే అని తేలింది. . పహల్గామ్ దాడి తర్వాత భారత టార్గెట్‌లో ఖచ్చితంగా హఫీజ్ సయీద్ ఉన్నాడని తెలిసి పాకిస్తాన్ ప్రభుత్వం, ఐఎస్ఐ అతడికి హై లెవల్ సెక్యూరిటీని కల్పించినట్లు- తెలుస్తోంది. పాకిస్తాన్ పంజాబ్ రాజధాని లాహోర్‌లోని జన సాంద్రత ఎక్కువగా ఉండే ఒక ఏరియాలో హఫీజ్ సయీద్ నివసిస్తున్నాడు. సాధారణంగా, ఉగ్రవాదులు మారుమూల ప్రాంతాల్లో ఉంటారు. అయితే, హఫీజ్ సయీద్ మాత్రం బిజీ ఏరియాలో నివసిస్తున్నాడు. అతడి నివాసంలో మసీదు, మదర్సా ఉన్నాయి. అతడి కోసం ఒక ప్రైవేట్ పార్కు కూడా ఉన్నట్లు- నిఘా వర్గాలు గుర్తించాయి. పాకిస్తాన్ ప్రభుత్వ భద్రతలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు.

హఫీస్ సయీద్ ఉంటున్న భవనం కింద బంకర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు హఫీజ్ సయీద్ జైలు ఉన్నాడని పాకిస్తాన్ బుకాయిస్తూ వస్తోంది. కానీ, అతను మాత్రం దర్జాగా అతడి నివాసం నుంచే ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగి స్తున్నాడు. గత నెలలో, హఫీజ్ సయీద్ సన్నిహితుడు అబూ ఖతల్ హత్య తర్వాత పాకిస్తాన్ హఫీజ్ సయీద్‌కి భద్రతను కట్టు- దిట్టం చేసింది. పహల్గామ్ దాడి నేపథ్యంలో ఈ భద్రతను మరింత పెంచినట్లు- తెలుస్తోంది.

పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ అతడి నివాసాన్నే సబ్ జైలుగా మార్చింది. సయీద్ బాహ్య ప్రాంతాలకు వెళ్లకుండా ఐఎస్ఐ అతడిని నిరోధిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి.

## అందాల పోటీలను అంతా వ్యతిరేకించాలి

తిరుపతి,ఏప్రిల్30 హైదరాబాద్‌లో అందాల పోటీలతో స్త్రీలను అవమానించరాదని, ఈ పోటీలను అందరూ వ్యతిరేకించాలని.. సీపీఐ కార్యదర్శి నారాయణ అన్నారు. పవిత్రమైన స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దని అన్నారు. తిరుపతి జిల్లా గూడూరులో మేనకోడలకు చెందిన కావేరి ఫుడ్ ప్రొడెక్ట్ షాపును నారాయణ ప్రారంభించి మాట్లాడారు. తన మేనకోడలు పావని అందాల పోటీలో పాల్గొంటే ఫస్ట్ వస్తుందని ఛలోక్తులు విసిరారు. కానీ అలా చేయడం తప్పని.. పవిత్రమైన స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దని కోరారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అందాల పోటీ-లు నిర్వహించడం అత్యంత బాధాకరం అన్నారు. ఈ పోటీ-లను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తన మేనకోడలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి పది మందికి సేవ చేయాలన్న సంకల్పంతో స్వయం ఉపాధిని ఎంచుకుందని గుర్తుచేశారు.

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల




హైదరాబాద్,ఏప్రిల్29 తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యా శాఖ అధికారికంగా ప్రకటిం చింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు- సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

## సింహాచలం ఘటనపై పవన్ తదితరుల విచారం

### ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్న లోకేశ్



అమరావతి,ఏప్రిల్30సింహాచలంలో గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు మృతిచెందినట్లు- తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చందనోత్సవ సమయాన ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో జనసేన పార్టీ పోస్ట్ చేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. విశాఖపట్నం జిల్లా అధికారుల నుంచి ఈ ఘటన వివరాలు తెలుసుకున్నాను. భారీ వర్షాల మూలంగా గోడ కూలిందని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించానని పవన్ పేర్కొన్నారు. సింహాచలం ఆలయం వద్ద జరిగిన దుర్ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి నారా లోకేశ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

బాధిత కుటు-ంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని వివరించారు. సింహాచలం దుర్ఘటనపై భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్యూలైన్‌లో ఉన్న ఏడుగురు మృతిచెందడం బాధాకరమన్నారు.

చందనోత్సవ సమయాన ఘటన జరగడం దురదృష్టకరమంటూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సింహాచలం ప్రమాదంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు కొల్లు రవీంద్ర, సంధ్యారాణి, ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## కాళేశ్వరంపై విమర్శలు మానండి

### నిరుపయోగ ప్రాజెక్టుగా చిత్రీకరణ తగదు

### ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి



నిజామాబాద్,ఏప్రిల్30 తెలంగాణ అంటేనే ఒక గొప్ప చరిత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక రాష్ట్రానికి మరో చరిత్ర సృష్టించిందని, కానీ కాంగ్రెస్ పాలకులు దీనిని విఫల ప్రాజెక్టుగా చూపాలని చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కాళేశ్వరం ద్వారా మన సత్తా ఏమిటో కెసిఆర్ రుజువు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఒక అద్భుతం కాళేశ్వరంతో సాక్షాత్కరించిందని, ఎండా కాలంలోనూ చెరువుల్లో నీటిని నింపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న కేసీఆర్ ఆకాంక్షకు ప్రతిరూపంగా ప్రాజెక్టు నిర్మాణం సాగిందని అన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుతోనే 70 ఏళ్లు దరిద్రం వదలిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణలో 37 లక్షల ఎకరాలకు సాగునీరు నిరంతరం అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడుతుంటే కాంగ్రెస్ వాళ్లు అప్పులు చేసి కట్టడం కూడా గొప్పేనా అంటూ హేళన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు నీటిని చూసి కళ్లు కుడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలు కేసీఆర్‌ను అపర భగీరథుడిగా చెప్పుకుంటాయని అన్నారు. అన్నారం, మేడిగడ్డ, కన్నెపల్లి, సుందిళ్ల ఈ మారుమూల గ్రామాలు నిన్నటి వరకు బాహ్య ప్రపంచానికి తెలియదని, ఈరోజు ఆ పల్లెల గురించి ప్రపంచం చెప్పుకుంటుందంటే ఆ గొప్పతనమంతా కేసీఆర్‌దే అన్నారు. 70 ఏళ్లుగా ఈ ప్రాంతాల మీదుగా గోదావరి జలాలు వృథాగా వెళ్లి సముద్ర గర్భంలో కలుస్తుంటే చూసుకుంటూ కూర్చున్న కాంగ్రెసోళ్లు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఇప్పుడు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ప్రాంతాలు ఎలా ఉన్నాయో అంతకంటే ఎక్కువ రెట్టింపు కాళేశ్వరంతో రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకూ ఆర్థిక వనరులను సమకూర్చాలన్నదే కేసీఆర్ లక్ష్యమ న్నారు. అందులో భాగంగానే రూ. 5 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారన్నారు. ఎండాకాలంలో గొర్రెలు వాతావరణాన్ని తట్టుకునేలా ఈ దాణా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విమర్శకు పదను పెట్టిందని అన్నారు. కాళేశ్వరంపై విమర్శలు మాని ఆ నీటిని ఉపయోగించాలని అన్నారు. ఏవైనా రిపేర్లు ఉంటే చేయాలని అన్నారు. అంతేగాని దానిని నిరుపయోగం చేసి నీటి సమస్యకు కారణం కారాదని అన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
గురువారం 1-5 -2025

# వేసవి సెలవులు కదా అని ఊరెళ్తున్నారా? దొంగల పట్ల తస్మాత్ జాగ్రత్త...

## సెలవులకు ఉళ్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు పాటించండి...చోరీలకు అడ్డుకట్ట వేయండి

## కే సముద్రం పోలీసులు చేసే సూచనలు పాటించాలని విజ్ఞప్తి..

## కేసముద్రం మండల ఎస్సై మురళీధర్ రాజ్



కేసముద్రం, ఏప్రిల్ 30, (తరంగాలు) సెలవులు వచ్చాయి కదా అని ఊరు వెళ్తున్నారా... మరి ఇల్లు జాగ్రత్త... సెలవుల కోసం కుటుంబాలే కాదు దొంగలు కూడా ఎదురు చూస్తుంటారు... వేసవిలో పిల్లలు, పెద్దలు, కలిసి సరదాగా పర్యాటక ప్రాంతాలు పుణ్యక్షేత్రాలు బంధువుల ఇండ్లకు వెళితే దొంగలు తలుపులకు తాళాలు వేసిన ఇంటిని టార్గెట్ చేస్తుంటారని అన్నారు. మీ ఇంటికి తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ ఇంటి స్థితిగతులను మొబైల్లో వీక్షించవచ్చని ఎస్సై మురళీధర్ రాజ్,పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బయట గేటు తాళం వేయకూడదని, లోపలి నుండి గొళ్ళెం పెట్టాలని, ఇంటిలోపల, బయట లైటు వేసి వుంచాలని పేర్కొన్నారు. ప్రజలు, పోలీసులు సమన్వయంతో కలిసి పనిచేస్తే చోరీలను నియంత్రించగలమని స్పష్టం చేశారు. ఇండ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లేట పుడు చుట్టు ప్రక్కల వారికి, స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలన్నారు..ఎవరైన మీ పరిసర ప్రాంతాల్లో అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లుగా గమనిస్తే తక్షణమే డయల్ 100 కు గాని స్థానిక పోలీస్ స్టేషన్ కు కానీ ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.అని స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ పలు సూచనలు చేశారు.

# టెన్త్ వార్షిక పరీక్ష ఫలితాల్లో అల్లిపురం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత






గోలీ. నేహా 516 పి. సానియా 496

మఠంపల్లి: ఏప్రిల్ 30 తరంగాలు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో జడ్.పి.హెచ్.ఎస్ అల్లిపురం పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి విజయ దుందుభి మోగించింది ఈ విద్యా సంవత్సరంలో ఇంగ్లీష్ మీడియం లో వార్షిక పరీక్షలకు 11 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 11 మంది కూడా పాస్ అయినారు అనగా 100% ఉత్తీర్ణతను సాధించడమైనది మా పాఠశాల విద్యార్థులుగోలి నేహా 600 మార్కులకు గాను 516 మార్కులు సాధించి, అంతేకాక గణితంలో 98 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో ఉన్నారు. తదుపరి పట్టేది సానియా 496 మార్కులు సాధించి ద్వితీయ స్థానం మరియు సుల్తానీ త్రివేణి 464 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఈ విజయ సాధనలో విద్యా సంవత్సరం మొత్తం ప్రతిరోజు ఉపాధ్యాయుల సూచనలు సలహాలు పాటిస్తూ ఎంతో శ్రద్ధగా చదివిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు మోదుగు శేషి రెడ్డి , ఏపీసీ చైర్మన్ శ్రీమతి కుక్కల మరియమ్మ మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

అలాగే ఇంతటి ఘన విజయాన్ని సాధించుటకు ఎంతో కృషి చేసిన ఉపాధ్యాయులను మరియు సహకరించిన తల్లిదండ్రులను కూడా ప్రధానోపాధ్యాయులు అభినందించారు. తమ గ్రామంలోని పాఠశాల విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు కావటం మరియు మంచి మార్కులు సాధించడం పట్ల గ్రామస్తులు తమ సంతోషం వ్యక్తం చేశారు

# పది ఫలితాల్లో సత్తా చాటిన ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్




గణపురం ఏప్రిల్ 30 తరంగాలు: బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో గణపు రం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూ ల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. 600 మార్కులకు గాను బి. సిరి చందన 561, డి.దీపాన్విత 550, బి. దీక్ష 541, కె .నిహారిక 532, జి. వైష్ణవి 521, మార్కులు సాధించారు . అదేవిధంగా పదిమంది విద్యార్థులు500 పైగా మార్కులు సాధించారు. 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాల గత 20 సంవత్సరాల నుండి మండలంలో ఉండి కూడా కార్పొరేట్ స్థాయి స్కూల్ లకు దీటుగా, అగ్రగామిగా నిలుస్తున్నదని పాఠశాల యాజమాన్యం తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అధికమార్కుల సాధించిన భాష బోయిన సిరి చందనను పాఠశాల యాజమాన్యం ల్యాదెల్ల యాదగిరి, ల్యాదెల్ల కృష్ణ, సుంకరి జగన్, పబ్బ శివ శంకర్ గౌడ్ అభినందించారు

# జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయం

## ఖమ్మం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

## ఫలించిన బీఆర్ఎస్ పోరాటం

## ఇది బీసీల విజయం: ఎంపీ రవిచంద్ర



ఖమ్మం జిల్లా బ్యూరో:ఏప్రిల్ 30(తరంగాలు) ఖమ్మం: దేశంలో జనాభా లెక్కల సేకరణ సందర్భంలో కులగణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తు ఎంపీ రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలను సేకరించేటప్పుడు,దాంతో పాటుగా కులాల గణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వకంగా స్వాగతించారు.ఇది బీఆర్ఎస్ విజయమని,బీసీల ఐకమత్యానికి ఒక ప్రబల నిదర్శనమని వ్యాఖ్యానించారు.అనాదిగా అన్ని రంగాలలో తీవ్ర అన్యాయాలకు, అణిచివేతకు గురవుతున్న బీసీల పక్షాన బీఆర్ఎస్ నిలబడి పోరాటాలు చేసిన ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తమిళనాడులో బీసీల సంక్షేమం, అభ్యున్నతికి అమలవుతున్న కార్యక్రమాలు,పథకాలను బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఆ రాష్ట్రంలో పర్యటించి అధ్యయనం చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో చోటు చేసుకున్న తప్పిదాలను ఎండగడుతూ బీఆర్ఎస్ ఉద్యమించిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పించి తీరాల్సిందేనన్న బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తమ పార్టీ బీఆర్ఎస్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మొదటి నుంచి కూడా అణగారిన వర్గాలకు కొండంత అండగా ఉంటున్న సందర్భాలను ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణకు అనుకూలంగా,చట్టసభలలో మహిళలు,బీసీలకు రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడమే కాక కేసీఆర్ స్వయంగా ప్రధాని నరేంద్రమోడీని కలిసి వినతిపత్రం అందించడాన్ని.. బీఆర్ఎస్ మంత్రులు, ఎంపీలు పలుమార్లు లేఖలు రాయడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.అలాగే, ఢిల్లీ వేదికగా పలుమార్లు ధర్నాలు చేపట్టి,సభలు, సమావేశాలు నిర్వహించి ఓబీసీల ఐక్యతను దేశానికి చాటి చెప్పా మని ఎంపీ వద్దిరాజు వివరించారు. కులగణన చేపట్టే సందర్భంగా ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా, తప్పిదాలు జరుగకుండా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభలలో 33%, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎంపీ రవిచంద్ర ప్రధాని నరేంద్రమోడీని కోరారు.అలాగే, తెలంగాణలో మంత్రివర్గ విస్తరణను వెంటనే చేపట్టి ఖాళీగా ఉన్న ఆరింటిలో నాలుగు పదవులను బీసీలకే కేటాయిస్తూ ప్రాధాన్యత శాఖలు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్య కొనుగోళ్లు జరగాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## తహసీల్దార్లు మండల స్థాయిలో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలి

## ధాన్యం కొనుగోలుపై తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్



ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 30(తరంగాలు) ఖమ్మం:రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య కొనుగోళ్లు పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్,ధాన్య కొనుగోళ్లపై తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని,తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు త్వరగా చెల్లింపులు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కొనుగోలు వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసేలా చూడాలని అన్నారు.యాసంగి పంటకు గాను జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటివరకు 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని,దీనికి గాను రైతులకు 85 కోట్ల 30 లక్షల రూపాయల చెల్లింపులు కూడా పూర్తి చేశామని,ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద మరో 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని అధికారులు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్స్ కు తరలించేలా పర్యవేక్షణ చేయాలన్నారు.కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ కోతలు ఉండడానికి వీలులేదని,రైతులకు ఎక్కడ నష్టం రాకుండా చూసుకోవాలని,కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగుల కొరత రాకుండా చూసుకోవాలని అన్నారు.ఎఫ్ఏక్యూ ప్రమాణాలు ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని,ఖచ్చితంగా రైతులు తూర్పార పట్టి ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చే విధంగా చూడాలని అన్నారు.తహశీల్దార్లు రోజు కనీసం ఒక ధాన్య కొనుగోలు కేంద్ర సందర్శన చేయాలని,కొనుగోలు కేంద్రంలో ఎంత మేర ధాన్యం కొన్నది,ఎంత మేర మిల్లులకు తరలించింది,గన్ని బ్యాగులు ఎన్ని తీసుకున్నది,ఎన్ని గన్ని బ్యాగులు వాడింది,ఇంకా గన్ని బ్యాగులు అవసరం తదితర వివరాలన్నీ తెలుసుకొని,లోతుపాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు.సమస్యలు ఉంటే స్థానికంగా పరిష్కరించాలని,స్థానికంగా పరిష్కారం చేయలేకపోతే వెంటనే పై అధికారుల దృష్టికి తేవాలని అన్నారు.ప్రభుత్వం ధాన్యం కొనుగోలును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సమీక్ష లో ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి,డిసిఓ గంగాధర్,కల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత,తహ శీల్దార్లు,ఏపీఎం లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్,మైనర్ డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల కౌన్సిలింగ్

## ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు



ఖమ్మం జిల్లా బ్యూరో ఏప్రిల్ 30(తరంగాలు) ఖమ్మం:మైనర్ డ్రైవింగ్ తో పాటు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులను నమోదు చేసి న్యాయస్థానంలో శిక్షలు పడేలా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల నగరంలో చేపట్టిన వాహనాల తనిఖీలలో డ్రంకెన్ అండ్ డ్రైవ్,మైనర్ డ్రైవర్లు ఎక్కువ సంఖ్యలో పట్టుబడుతునట్లు తెలిపారు.మద్యం తాగి వాహనం నడిపి ఏదైనా జరగరానిది జరిగితే ఆ తర్వాత కుటుంబ సభ్యులు ఎలా బాధపడతారో తెలిపేలా సిద్ధం చేసిన వీడియోలను స్క్రీన్ పై చూపిస్తున్నామని తెలిపారు .పిల్లలు అనాథలుగా మారడం,యాక్సిడెంట్స్ జరిగితే కుటుంబాలు వీధిపాలు కావడం వంటి వీడియోలు చూపడంతో పాటు తల్లిదండ్రులకు సైతం కౌన్సెలింగ్ ఇస్తున్నామని తెలిపారు.చివరకు మళ్లీ డ్రంకెన్ డ్రైవ్ చేయబోమని వాళ్లతో ప్రమాణం చేయిస్తున్నామని,కౌన్సెలింగ్ తర్వాత వాళ్లను కోర్టులో ప్రొడ్యూస్ చేస్తున్నట్లు తెలిపారు. న్యాయస్థానం జరిమానా విధిస్తున్నారని తరచూ.. తప్పు చేస్తే జైలు శిక్ష కూడా విధిస్తున్నారని తెలిపారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు నగరంతో ప్రతిరోజు డ్రంకెన్ డ్రైవ్స్ తనిఖీలు చేపడుతునట్లు తెలిపారు.డ్రంకెన్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడితే కౌన్సెలింగ్ ఇచ్చి,కోర్టుకు సబ్మిట్ చేస్తున్నాం. తరచూ పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని ఆర్టీఏ ఆఫీసర్లకు లెటర్ పెడుతున్నామని తెలిపారు.కాగా డ్రంకెన్ డ్రైవింగ్ కేసులలో పట్టుబడి శిక్ష ఖరారైన వాహనదారులకు ప్రభుత్వ ఉద్యోగాలు, వీసాలు, పాసుపోర్టు అంశాల్లో ఇబ్బందులు తలెత్తుతాయని స్పష్టం చేశారు.ఎవరైనా తాగి పట్టుబడితే ఫ్యామిలీ మెంబర్స్ ముందే వాళ్లకు కౌన్సెలింగ్ ఇస్తున్నామని,తాగి డ్రైవ్ చేసే వారిలో మార్పు తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు.వారానికి రెండు సార్లు ఇలా కౌన్సెలింగ్ ఇస్తున్నామని అన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో ఆర్బిట్ ప్రభంజనం




వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 30,(తరంగాలు) ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ ఇ- టెక్నో స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించారని ప్రిన్సిపల్ %డ% కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులలో ఎం. వినీల్ రెడ్డి 581, టి. సంజనా రెడ్డి 580, ఏ.విశాల్ రెడ్డి 573, ఐ.వర్షిత్571 మార్కులు సాధించారు. 120 మంది విద్యా ర్థులలో 90 మార్కులు కి పైగా ఇంగ్లీషులో 68, సైన్స్ లో 63, మ్యాథమెటిక్స్ లో 47,సోషల్ లో 40, తెలుగులో 30,హిందీలో 14 మంది విద్యార్థినీ విద్యార్థులు సాధించారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ %డ% కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి,డైరెక్టర్ హారిక -భగవాన్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ,విద్యార్థులను అభినందించారు.

# సీపీఎం టీషర్ట్స్, కళాకారులకు గజ్జలు అందించిన దాతలకు అభినందనలు

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు



జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 30,(తరంగాలు): మే డే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా తమ్మడపల్లి జి గ్రామంలో సిపిఎం పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తూ పదివేల రూపాయల విలువైన టీ షర్టు అందించిన రాపర్తి రాజు శ్రీరాములు 4000 రూపాయల విలువైన కళాకారులకు గజ్జలు అందించిన కొంత అంజయ్యలకు పార్టీ జిల్లా కమిటీ నుండి అభినందనలు తెలిపినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పేర్కొన్నారు.కమ్యూనిస్టులకు పురిటి గడ్డ అయిన తమ్మడపల్లి జి గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార కోసం నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నటువంటి పార్టీ శ్రేణులను మరింత ప్రోత్సహించడంలో భాగంగా అభిమానంతో సహాయ సహకారాలు అందించిన దాతలకుసీపీఎం పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు,పార్టీ మండల కమిటీ సభ్యులు నక్క యాకయ్య, గ్రామ నాయకులు వేల్పుల రవి,ఎండి శంసోద్దిన్,వేల్పుల పెద్ద రాములు, వడ్లకొండ రాజు, పులిగిల్ల నాగరాజు, వేల్పుల చిన్న రాములు, రాపర్తి సోమయ్య, చిలుకాని ప్రశాంత్, నక్క వేణు,నక్క అజయ్, ఎండి జమాల్, దాతలు రాపర్తి రాజు,కొంతం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కె జి ఎన్ ఎంటర్ప్రైజెస్ ప్రారంభం




కేసముద్రం,ఏప్రిల్ 30, (తరంగాలు)కేసముద్రం మున్సిపల్ పట్టణం కేంద్రంలో కేజీఎన్ ఎంటర్ప్రైజెస్ బుధవారం ప్రారంభోత్సవం జరిగింది, కేజియన్ ఎంటర్ప్రైజెస్ యజమాన్యం సాన్ ఉలా?న్, ఇస్రార్ ఖాన్, కేసముద్రం పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటు ధరలలో ఇంటీరియర్ డెకరేషన్ ఫాల్ సీలింగ్ వినియోగదారులకు అతి తక్కువ ధరలలో ఫాల్ సీలింగ్ ఇంటీరియర్ డెకరేటర్ చేసి అందిస్తామని తెలిపారు. ఇప్పటివరకు కేసముద్రం పట్టణంలో ఫాల్స్ సీలింగ్ మెటీరియల్ తో ఫిట్టింగ్ చేసేవారు అందుబాటులో లేరని ఇకనుండి కేసముద్రం పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని అందరికీ సరైన అందుబాటు ధరల్లో సౌలభ్యం ఉంటుందని అన్నారు. వినియోగదారులు ఎవరైనా పాల్ సీలింగ్ డిజైన్ చేయించుకోవాలనుకునేవారు కేజీఎన్ ఎంటర్ప్రైజెస్ పట్టణ కేంద్రంలో పొట్టి శ్రీరాములు సెంటర్ కూడలిలో షాప్ నూతనంగా ప్రారంభించామని వినియోగదారులు నేరుగా మమ్మల్ని సంప్రదించి మీకు అందుబాటు ధరల్లో పాల్ సీలింగ్ మెటీరియల్ తో మీకు నచ్చిన డిజైన్ లో ఫిటింగ్ చేసి అనుకున్న టైంలో అందిస్తామని పేర్కొన్నారు.

# ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

18 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 30(తరంగాలు) ఖమ్మం:దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్,కలెక్టరేట్ లో ఏప్రిల్ నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందుతున్న 18 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఏప్రిల్ నెలలో ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న డాక్టర్ జి.పద్మావతి,ఎస్.ఆర్.అండ్ బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కే. దమయంతి,ఈఈ ఆర్ అండ్ బీ సత్తుపల్లి కార్యాలయంలో అసిస్టెంట్ టెక్నికల్ అధికారిగా పని చేస్తున్న జి. వేంకటేశ్వర్ రావు, వైద్యారోగ్య శాఖలో మంచుకొండ పిహెచ్సి నందు ల్యాబ్ టెక్నికల్ గ్రేడ్ 2 అధికారిగా పనిచేస్తున్న మహమ్మద్ ఖాజా మునీరుద్దిన్, పెద్దగోపతి పిహెచ్సి నందు ఎంపిహెచ్ఎస్ గా పనిచేస్తున్న పారుపల్లి సుజాత, వైరా ఏరియా ఆసుపత్రి నందు జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఏ.శ్యామ్ లాల్, ఖమ్మం జిల్లా ఆసుపత్రి నందు నర్సింగ్ సూపరింటెండెంట్ గా పని చేస్తున్న ఎన్.అంతోనమ్మ,పంచాయతీరాజ్ శాఖలో ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ నందు సేవక్ గా పనిచేస్తున్న మహమ్మద్ అబ్దుల్ గని,ముదిగొండ ఎంపీడీవో కార్యాలయంలో ఓఎస్ గా పనిచేస్తున్న మహమ్మద్ యూసఫ్, ఎన్కూరు ఎంపీడీవో గా పని చేస్తున్న ఎస్.రమేష్ ,మధిర ఎంపీపీ కార్యాలయంలో స్వీపర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు, సత్తుపల్లి తహసిల్దార్ గా పని చేస్తున్న యోగేశ్వర రావు,ఎస్సీ అభివృద్ధి శాఖలోని సత్తుపల్లి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారిగా పని చేస్తున్న పి. లక్ష్మీనారాయణ,జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ.సోమశేఖర శర్మ, గిరిజన శాఖలో ఉసిరికాయలపల్లి ఏహెచ్ఎస్ లో ఎస్ఏ పనిచేస్తున్న ఎస్.నాగేశ్వర్ రావు,తిరుమలాయపాలెంలో కుక్ గా పనిచేస్తున్న బానోత్ బాబి,పశుసంవర్ధక శాఖలో జాయింట్ డైరెక్టర్ గా పని చేస్తున్న డాక్టర్ కే.వెంకట నారాయణ, సంక్షేమ శాఖలో సత్తుపల్లి సిడిపిఓగా పనిచేస్తున్న కనకదుర్గ పదవి విరమణ పొందుతున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ చేశారు,విధి నిర్వహణలో సాధించిన ఘనతలు,మంచి జ్ఞాపకాలు,కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు,వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ జేశారు.పదవి విరమణ పొందుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కళాశాలలో మంచి మార్పు తీసుకుని వచ్చారని,పిల్లలకు మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రత్యేక శ్రద్ధతో ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య, భోజనం,అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు,ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ పిల్లల తల్లి దండ్రులకు జవాబుదారీతనంతో ఉంటూ విప్లవాత్మకమైన మార్పు ప్రభుత్వ పాఠశాలల్లో తీసుకొని వచ్చేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ బాగా పని చేశారని కలెక్టర్ ప్రశంసించారు.నేడు పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని,నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని,ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే,మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు.ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు.పదవి విరమణ పొందుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.పద్మావతి మాట్లాడుతూ...ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలోనే చదువుకొని అదే కళాశాలకు ప్రిన్సిపాల్ గా పదవి విరమణ పొందడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ గా తనకు జిల్లా కలెక్టర్లు సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు.పదవి విరమణ పొందిన తర్వాత కూడా కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు.పదవి విరమణ పొందుతున్న జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న సోమశేఖర శర్మ మాట్లాడుతూ...సాధారణ ఉపాధ్యాయుని గా తన కెరియర్ ప్రారంభించానని, జూనియర్,సీనియర్ లెక్చరర్ గా చేసి,జిల్లా విద్యా శాఖ అధికారిగా పనిచేశా నన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయులను సమన్వ యం చేసుకుంటూ పని చేయడం జరిగిందని, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు, డిప్యూటేషన్ వంటివి పకడ్బందీగా చేపట్టామని అన్నారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో విద్యా శాఖలో అనేక మంచి కార్యక్రమాలు తీసుకున్నామని,పేద విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞానం అందేలా ప్రత్యేక ల్యాబ్స్ ఏర్పాటు,నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు కిచెన్ గార్డెన్స్ ల పెంపుదల, మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచేందుకు జిల్లా అధికారులచే తనిఖీ చేయడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. పదవి విరమణ తర్వాత విద్యాశాఖకు అవసరమైనప్పుడు తన సహకారం అందజేస్తానని తెలిపారు. పదవి విరమణ పొందుతున్న సత్తుపల్లి తహసిల్దార్ యోగేశ్వర్ రావు మాట్లాడుతూ...1987లో మొదటిసారి ఉద్యోగంలో జాయిన్ అయ్యానని, 2008 లో రివార్డు తీసుకు న్నానని అన్నారు.పదవి విరమణ పొందుతున్న వైరా ఆసుపత్రి జూనియర్ అసిస్టెంట్ ఏ.శ్యామ్ లాల్ మాట్లాడుతూ...1981 లో ఉద్యోగంలో చేరానని, 45 సంవత్సరాల సర్వీస్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చాలా కష్ట పడేవారని,ఆ రోజులలో ప్రభుత్వ వైద్యం మాత్రమే అందుబాటులో ఉండేదని, అధికంగా కేసులు వచ్చినప్పటికీ విసుగు చెందకుండా మంచి సేవలు అందించే వారని,వారితో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని అన్నారు.డిసిహెచ్ఎస్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సజావుగా పనులు జరిగాయని,ఉద్యోగు లను ప్రోత్సహిస్తూ చేసే పనికి ఎప్పటి కప్పుడు ప్రశంసిస్తూ ఉత్సాహంగా పనిచేసేలా చేశారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా,డిడి సోషల్ వెల్ఫర్ కె.సత్యనారాయణ, డివైఎస్ఓ సునీల్ రెడ్డి,జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి.జ్యోతి,కలెక్టరేట్ ఏవో అరుణ,సీనియర్ అసిస్టెంట్ వెంకన్న,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణపురం మోడల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

98.5 శాతం ఉత్తీర్ణత

పాఠశాల టాపర్లుగా నిలిచిన కీర్తన,సాయి శివాని, రితికజ




గణపురం ఏప్రిల్ 30 తరంగాలు: బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మోడల్ పాఠశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల టాపర్ గా కీర్తన 542, నాగపురి సాయి శివాని, రితికజ 538 సమాన మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. పదో తరగతి పరీక్షకు 66 మంది విద్యార్థులు హాజరు కాగా 65 మంది విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత 98.5 శాతం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు. పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థినిలను మోడల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

# వరి ధాన్యం కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



గణపురం ఏప్రిల్ 30 తరంగాలు : గణపురం మండలంలోని అప్పయ్యపల్లి సీతారాంపూర్ గ్రామాల్లో పీఏసీఎస్, ఐకెపి, సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పిఎసి చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ అప్పయ్య పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కొడారి రవి మాజీ సర్పంచ్ దోమల రవీందర్ పిడిశెట్టి దేవేందర్ ఎలకపెల్లి రమేష్ ప్రభాకర్ రెడ్డి కొప్పుల దేవేందర్ దోమల ఓదెలు ఐకెపి ఇన్చార్జి కాసర్ల రమ సాంబలక్ష్మి గుండు సుగుణ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper



# మండల స్థాయిలో టాపర్ గా నిలిచిన శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు

మొదటి స్థానంలోరామ్ చరణ్ రెండో స్థానంలో కేసరి సహని



గణపురం ఏప్రిల్ 30 తరంగాలు : బుధవారం విడుదలైన పది ఫలితాల్లో మండల స్థాయిలో శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. మండలంలో బస్వరాజుపల్లి శ్రీ నేతాజీ ఉన్నత పాఠశాల 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఫలితాలతో బూర రామ్ చరణ్(567), కేసరి సహని( 563), లుబ్న షరీఫ్ ( 557), మండల స్థాయిలో ప్రథమ , ద్వితీయ స్థానాలతో పాటు పది మంది విద్యార్థులకు పైగా 500 మార్కుల పైన కైవసం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంతటి అఖండ విజయానికి చేయూతనందించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య అభినందనలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.60,000/- లను అందజేసిన బీ

కోలపుడి యోహాన్

14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



హుజూర్ నగర్బీ ఏప్రిల్ 30 (తరంగాలు )మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారంతో 14 వ వార్డులో సీఎం సహాయనిధి నుంచి బాధితుడికి రూ .60000 /-వేల చెక్కును అందజేసిన14వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలపుడి యోహాన్ మరియు కమిటీ సభ్యులు. హుజూర్ నగర్ పట్టణంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ఆదేశాలతో 14 వ వార్డులో వార్డు ఇంచార్జ్ కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో బుధవారం బాధితుడు నమోజు లక్ష్మాచారి ఇంటి వద్దకు వెళ్లి రూ .60000 /-వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వార్డు సభ్యుల చేతుల మీదుగా అందజేశారు.వార్డు అధ్యక్షులు యోహాన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కంటే ఇప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరగా వస్తున్నాయని గతంలో 30% ఇస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 40% పేమెంట్ ఇస్తుందని ఏ కార్పొరేట్ హాస్పిటల్ లో నైనా ఆధార్ కార్డ్ తెల్ల రేషన్ కార్డు ఉంటే 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నారని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వార్డు పరిధిలో ఏ కుటుంబం లోనైన వైద్యం విషయంలో మరియు ఏ ఇతర సమస్య లోనైనా తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ ఇస్తే, అందుబాటులో ఉంటామని , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చోరవతో రాష్ట్ర ప్రజలందరికీ రేషన్ షాపులద్వారా ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించడంతో ప్రజలందరూ సంతోషాలతో పండుగ చేసుకుంటున్నారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో.. వార్డు కమిటీ సభ్యులు,పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు, మామిడి అశోక్ ,కోల్లపూడి కాంతయ్య, బండి నాగేశ్వరరావు, తుపాకుల శీను, ముర్వ బాబు, గొర్రె నరసింహ,కోటి, జింకల నరసింహ, రామకృష్ణారెడ్డి,కోలపూడి ప్రవీణ్, కుడితొట్టి నిఖిల్, కోల్లపూడి విక్రమ్, నాగరాజు,అనీఫ్ తదితరులు పాల్గొన్నారు

# సట్ల లక్ష్మి పార్థివదేహానికి చిలువేరు సమ్మి గౌడ్ నివాళులు




కేసముద్రం,ఏప్రిల్ 30, (తరంగాలు)కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీను మాతృమూర్తి సట్ల లక్ష్మి మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ నివాళు లర్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారిని ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ సీనియర్ నాయకులు మూల భూలోక రెడ్డి,మాజీ ఎంపీటీసీ మేడి ఉపేందర్,బాలాజీ రెడ్డి, మాజీ సర్పంచ్ శోభన్, శ్రీరామ్ రెడ్డి తదితరులు ఉన్నారు...

# కాజీపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి



తారంగాలు .క్రైమ్ రిపోర్టర్ ఉమ్మడి జిల్లా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం కాజీపేట డివిజన్ పరిధిలోని కాజీపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట కాజీపేట్ ఏసీపీ తిరుమల్, ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్. ఐ.లు నవీన్, శివకృష్ణ, లవణ్ కుమార్ పాల్గోన్నారు

# శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



గణపురం ఏప్రిల్ 30 తరంగాలు : బుధవారం విడుదలైన 2024-25 ఫలితాలలో శ్రీ నారాయణ హై స్కూల్‌విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత తో పాటు అత్యుత్తమ మార్కులు సాధించిన, మా విద్యార్థి మూల అవినాష్ 557/600,వంగ నందిని 545/600,కొవ్వూరి శ్రీనిధి 542/600,సింగం సాత్వికృష్ణ 540/600,దనియాల వరుణ్ 534/600,మార్క వరుణ్ 533/600,ఎర్రబెల్లి సాయి తేజ 528/600,మాడిశెట్టి పూజిత 526/600,కొర్ర సాయిరాం 516/600, బుడిగే అక్షిత 500/600 ,500 ల పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 10 మంది,450 నుండి 500 లోపు మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది, పరీక్షలకు హాజరైన వారు 20 మంది, ఉత్తీర్ణత శాతం 100 శాతం అత్యుత్తమైన ఫలితాలను సాధించిన విద్యార్థులను.శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నాగనబోయిన రవి డైరెక్టర్ శశిధరచారి గారు, ప్రిన్సిపాల్ స్వప్న చారి ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కారణమైన విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# ఉపాధిహామి పథకం ఉద్యోగులు సమస్యలను పరిష్కరించండి

ఎంపీవోకి వినతి చేసిన ఉపాధి హామి ఉద్యోగులు..



పాలేరు ఆర్సీ, 30ఏప్రిల్ (తరంగాలు)కూసుమంచి మండలం గ్రామస్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధిహామి పథకం అధికారులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ,కూసుమంచి మండలంలో పనిచేస్తున్న ఆ శాఖ ఉద్యోగులు, అధికారులు కోరారు. బుధవారం కూసుమంచి ఎంపీవో రామచంద్రయ్య కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించటం తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మా న్యాయమైన సమస్యలను పరిష్కరించి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గత 2006 సంవత్సరం నుండి 20 సంవత్సరాలుగా మండల పరిషత్ పరిధిలో ఉపాధి కూలీలకు నిత్యం అందుబాటులో ఉంటూ కేవలం ఉపాధి హామీ పనులను కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల అమలులో మా వంతుగా పనిచేస్తున్నామని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మమ్ములను, మా సేవలను గత ప్రభుత్వాలు గుర్తించకపోవడం చాలా బాధాకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం సరైనా సమయంలో వేతనాలు ఇవ్వాలని కోరారు. కావున ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు నెరవేరుస్తూ మా న్యాయమైన సమస్యను పరిష్కరించడంతోపాటు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇప్పించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అప్పారావు, ఈ సి కరుణ, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, భవాని, రవికాంత్, కంప్యూటర్ ఆపరేటర్స్ నరసింహారావు, తులసీ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు కావాలా నిర్మానుష ప్రదేశాలకు రండి

నిర్మానుష ప్రదేశాలే మత్తు వ్యాపార కేంద్రాలు

గ్రామాల్లో పోలీసుల నిఘా తగ్గింది అంటున్న ప్రజలు



నల్లబెల్లి/ ఏప్రిల్ 29 తరంగాలు:ఒకప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటి మల్లంపల్లి మండలం, నల్లబెల్లి మండలం ఉండేటివి కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ఇప్పటి మల్లంపల్లి మండలం ములుగు జిల్లాకి నల్లబెల్లి మండలం వరంగల్ జిల్లాలో కి వెళ్లిపోయాయి. ఈ మండలాలో పోలీస్ నిఘా తక్కువున్నటువంటి మహమ్మద్ గౌస్ పల్లి, నల్లబెల్లి మండలం లోని నిర్మానుష్య ప్రదేశాలను మత్తుకు అడ్డగా ఏర్పాటు చేసుకొని గ్రామాల్లో 14 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల యువతనే టార్గెట్గా చేస్తూ గంజాయి విక్రయాలు కొనసాగిస్తున్నారు దీనితో విద్యార్థులు, యువత తెలిసి తెలియని వయసులో తమ బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసుకుంటున్నారు. నల్లబెల్లి మండలంలో జరిగిన యాక్సిడెంట్లో యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఆక్సిడెంట్లు జరగడానికి, మితిమిరిన వేగం తో పాటు , మత్తు(గంజాయి) కూడా ఒక కారణం అని మండలం లో జోరుగా ప్రచారం సాగుతోంది . మత్తు పదార్థాలు వివిధ రూపాలలో గ్రామీణ ప్రాంతాలకు చేరి యువత భవిష్యత్తు ను ఆగం చేస్తుంది.తల్లిదండ్రుల కలలను కలలుగానే మిగిలిస్తున్నారు.యువత ముఖ్యంగా పాఠశాల మానేసిన పిల్లలు మత్తు (గంజాయి )కు బానిస అవుతున్నారు.గంజాయి తో యువత బానిసలు గా అవుతున్నారు. గంజాయి సేవించే వారిలో ఎక్కువగా యుక్త వయసు వాళ్ళు ఉండడం విశేషం. చిన్న వయసులోనే గంజాయి కి అలవాటు పడి తమ జీవితాలను పోగొట్టుకుంటున్నారు. గంజాయి అమ్మకాలు, కొనుగోలు నిర్మానుష్య ప్రదేశాలను అడ్డాలుగా మార్చుకున్నారు. పట్టణాల్లోనే కాకుండా పల్లెల్లో సైతం నిర్మానుష్య ప్రదేశాల్లో గంజాయి విక్రయిస్తున్నారు. ఇతర జిల్లాలో కి వెళ్లే గంజాయి నీ పట్టుకొన్న పోలీసులకు మండలంలో విక్రయిస్తున్న గంజాయి కనిపించడం లేదా! వారి మండలం లోని గంజాయి ను ఎందుకు పట్టుకోవడం లేదో అర్థము కావటం లేదు. పోలీసులు ఎప్పటికప్పుడు నిర్మానుష్య ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు అంటున్నారు

# వరి పండించిన రైతులని ఆదుకోవాలి.

రెవిన్యూ మంత్రి పొంగులేటికి వినతి చేసిన సీపీఎం..



పాలేరు ఆర్సీ, 30 ఏప్రిల్ (తరంగాలు ) కూసుమంచి మండలం లో ఉన్న వరి పండించిన రైతుల ను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డిని సీపిఎం అనుబంధ తెలంగాణ రైతు సంఘం నాయకులు కోరారు. బుధవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంకు వచ్చిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని రైతు సంఘం నాయకులు కలిసి వినతి చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కూసుమంచి మండలంలో ఈ సంవత్సరం యాసంగి పంటగా 16 వేల ఎకరాల్లో వరి పండించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పగా, సన్న వడ్లను పండించాలని రైతులు ఎకరాకి ముప్పు 40 బస్తాల వరకు పంటను పండించారని, అట్టి పంటను రైతులు అనేక కష్టాలు పడి ఆరబెట్టి ఐకెపి ద్వారా ప్రభుత్వానికి అమ్ముటకు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి వడ్లను సక్రమంగా కాటాలేయకుండా లారీలు లేవని, బస్తాలు లేవని రైతుల్ని తీవ్ర ఇబ్బందులు పాలు చేస్తున్నారని, కొనుగోలు ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. ఈ రోజు కూసుమంచి మండలంలో అకాల వర్షానికి వరి పంట తడిసిపోయి, దెబ్బతినేటట్టు ఉందన్నారు. పంట సరిగా ఎండ లేదని, క్వింటాకు ఆరేడు కేజీలు తరుగు తీస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కాంటాలు అయిన వాటికి సంబంధించి బోనస్ లు కూడా ఇవ్వలే దని అన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎక్కువ మొత్తంలో లారీలు తీసుకువచ్చి రైతాంగం పండించిన వారిని వెంటనే కాంటాలు వేచి రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం..

రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ రైతు సంఘం కూసుమంచి మండల కమిటీ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేయగా, ఈ సందర్భంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందిపడకుండా కచ్చితంగా ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామినిచ్చారు. రైతులకు ఏఒక్కరికి కష్టం రాకుండా చూస్తామని హామి నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తోటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్ రావు, శీలం గురుమూర్తి, మల్లెపల్లి మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463
గురువారం 1-5 -2025

## పది ఫలితాలలో వివేకవర్ధిని ప్రభంజనం

కేసముద్రం,ఏప్రిల్ 30, (తరంగాలు) బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.ఎండి.రిజ్వానా 581, బి.తేజస్విని 580, బి.రోహిణి 578, ఎస్డి. హార్సియా 578, ఏం.లాస్య 575 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా 'మా ఇంటి మణిదీపం..'

**– మంగలితండాలో .బానోత్ ప్రసాద్,పూలన్, దేవి,**

**దంపతులకు సన్మానం. సీడీపీవో కవిత,**




పాలేరు ఆర్సీ, 30ఏప్రిల్ ( తరంగాలు) : ఆడపిల్ల పుడితే ఆ ఇంట్లో వేడుక చేయాలని ఐసీడీఎస్ తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ సీడీపీవో కవిత అన్నారు. బుధవారం మండలంలోని మంగలితండా గ్రామంలో నాయకన్ గూడెం సెక్టార్ అధికారుల ఆధ్వర్యంలో మాఇంటి మణిదీపం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం ఏ ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు పుడతారో ఆ తల్లిదండ్రులను, వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ పరంగా గొప్పగా సన్మానం చేసి, వారి ఇంట్లో వేడుక చేయాలని ఆదేశించారని, అందులో భాగంగానే ప్రసాద్, పూలన్ దేవి దంపతులను ఘనంగా సన్మానించామని తెలిపారు. ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా చదివించాలని, వారిపట్ల వివక్ష చూపరాదని తెలిపారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించారు. ఒక వేళ పిల్లలు కలగని దంపతులు దత్తత తీసుకునే విషయలో చట్టబద్ధమైన పద్ధతులను అనుసరించి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ ఉమ, ఏఎన్ఎం, అంగన్ వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆయాలు, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మండల టాపర్ గానిలిచినా పి రెండవ స్థానంలో సి హెచ్.మౌన శ్రీ మూడవ స్థానం లో అర్చన



జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 30,(తరంగాలు): బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ తాజాగా విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని పి.హేమ అద్భుతమైన విజయం సాధించింది. మొత్తానికి 600మార్కులకు 571మార్కులు సాధించి. మండల టాపర్ గా నిలిచింది.అదేవిదంగా తమ్మడపల్లి జి జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో చదువుతున్న మౌనశ్రీ ద్వితీయ స్థానం సాధించింది. 600 మార్కులకు 567 మార్కులు వచ్చాయి.మూడవ స్థానం లో ఎర్ర అర్చన 600 మార్కుల గాను 566 మార్కులు వచ్చాయి. తను రత్న నగర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్లో చదువుతుంది.మిగతా స్థానాలలోఅభిగానశ్రీ 600గాను, 562మార్కులు, పి. వైష్ణవికి 600గాను 560మార్కులు వచ్చాయి కే జి బి వి లో చదువుతూ మంచి మార్కులు సాదించింది. సముద్రాల ల తేజ స్విని 600 మార్కులకు గా ను 559 మార్కులు వచ్చాయి. కుక్కల శివానికి 600గాను 559మార్కులు వచ్చాయి. ప్రజల గీతకు 600 మార్కులకు ను 558మార్కులు వచ్చాయి. బానోతు 600గాను 549 మార్కులు,అలాగే ముదకే కేశకు 600 కు మార్కులకు గాను 549 మార్కులు వచ్చా యి. పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు.

## కల్వల మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




కేసముద్రం, ఏప్రిల్ 30, ( తరంగాలు)బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో కేసముద్రం మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం మొదటి మూడు ర్యాంకులు కైవసం చేసుకున్న మోడల్ స్కూల్ కల్వల విద్యార్థులు కొనతం మనస్విని జాటోత్యోగేష్ యారా సాత్విక్ మరియు 500 మార్కులు దాటిన విద్యార్థులు 30 పైగా ఉన్నారు వీరందరినీ ప్రిన్సిపాల్ పరిమి నవీన్, అభినందించారు మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలియపరిచారు.

# మత విద్వేషాలను రెచ్చగొట్టే మతోన్మాదులను ప్రతిఘటించండి

**పూలే అంబెడ్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణ ఉద్యమాలు**

**కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**




వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 30, (తరంగాలు) మత విద్వేషాలు రెచ్చగొడుతున్న మతోన్మాదుల దౌర్జన్యాలలో యువతరం ప్రతిఘటించాలని పులి అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణ ఉద్యమాలు చేపట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం వరంగల్ శంబునిపేట ఫంక్షన్ హాల్ లో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర సభ నిర్వహించారు ఆరూరి కుమార్ అధ్యక్షత వహించారు. సభా ప్రారంభానికి ముందు పూలే అంబేద్కర్ చిత్రపటాలకు వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆయన మహాత్మా జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ లు తుది శ్వాస వరకు మనువాదానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించారని వారే మన ఆధునిక భారతావని నిర్మాతలని వారు చూపిన మార్గములో నేటితరం మనువాదంపై మహోద్యమమం చేపట్టాల న్నారు.కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ లాంటి మహనీయులను భారత దేశంలో ఒక కులానికి పరిమితం చేయటం ద్వారా వారిని అవమానిస్తున్నారని ఆధునిక భారతానికి నిర్మాతలు అనే విషయాన్ని నేటితరం మర్చిపోతుందన్నారు వేల సంవత్సరాల మనుస్మృతి శూద్రులకు విద్యను నిషేధిస్తే, పూలే దంపతులు అందరికీ విద్య కోసం తుది శ్వాస వరకు కృషి చెప్పారు.మహిళా సమానత్వం కోసం నాటి ఆటవిక సమాజాన్ని నాగరిక సమాజంగా మార్చారని కొనియాడారు మనువాద సంస్కృతిపై పూలే నడిపిన ఉద్యమాలు సంస్కరణలు భారతదేశం నేటి స్థితికి చేరిందన్నారు.మెజారిటీ ప్రజల కోసం నాడు పూలే నడిపిన ఉద్యమాలు ముఖ్య భూమిక పోషించాయన్నారు. వితంతువులకు శరణాలయాలు శూద్రులు అస్పృశ్యులకు పాఠశాల నెలకొల్పడం వంటి కార్యక్రమాలతో పాటు సత్యశోధకు సమాజ్ ను స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారని చెప్పారు. ఆయన అందరికీ విద్య కోసం కృషి చేస్తే నేటి మనువాద పాలకులు నూతన జాతీయ విద్యా విధానం పేరుతో కాసులు ఉన్న కొందరికి కార్పొరేట్ విద్యను అందిస్తున్నారని అట్టడుగు వర్గాలకు నూతన జాతీయ విద్యా విధానంతో రిజర్వేషన్స్ లేకుండా చేశారన్నారు పూలే ఆశయాలకు విరోధిగా కేంద్ర బిజెపి సర్కార్ పని చేస్తుందన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కొలుస్తూ ఆయన అధ్యయన లోతులను విస్మరిస్తున్నారని చెప్పారు భూమి జాతీయకరణ జరగాలని పరిశ్రమలలో కార్మికులకు యాజమాన్య వాటా హక్కు ఉండాలని నాడే ఆయన రాష్ట్రాలు మైనార్టీలు అనే పుస్తకంలో ప్రస్తావించారని చెప్పారు మహిళా సమానత్వం కోసం హిందూ కోడ్ బిల్లు తీసుకొచ్చి నాటి ప్రభుత్వం అంగీకరించకపోతే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు నేడు కేంద్ర బీజేపీ సర్కార్ విధానాల వల్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందన్నారు దేశంలో పౌరులందరికీ హక్కులు కల్పించిన రాజ్యాంగమే కనుమరుగ అయ్యే ప్రమాదం ఉందన్నారు ప్రజ స్వామ్య దేశాన్ని మతరాజ్యంగా మార్చే కుట్రలు చేస్తున్నారని దీంతో అట్టడుగు వర్గాలకు ఈపాటి హక్కులు ఉండవన్నారు భారత రాజ్యాంగం భారతదేశ ప్రజలందరికీ గుండెకాయ లాంటిదని దాన్ని రక్షించుకోవడం నేటి తరం కర్తవ్యం కావాలన్నారు ప్రైవేట్ రంగం 85 శాతానికి పెరిగిందని అందులో రిజర్వేషన్స్ లేకుండా సామాజిక న్యాయం ఎలా సాధమన్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం మహా ఉద్యమం జరగాలన్నారు పూలే అంబేద్కర్ పుట్టిన ఏప్రిల్ నెలలను కేవీపీఎస్ మహనీయుల మాసంగా పాటిస్తుందన్నారు కుల వివక్ష అంటరానితనంపై పూలే అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ రంగయ్య ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగంటి రత్నమాల ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బిర్రు మహేందర్ మాదిగ, మాల మహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పసుల రామ్మూర్తి మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దుర్గయ్య,కెవిపిఎస్ సీనియర్ నాయకులు నలిగంటి అనిల్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉసిల్ల కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల ఉదయ్ జిల్లా సహాయ కార్యదర్శి పోడేటి దయాకర్, సుమన్,కొంగర వరుణ్ కుమార్,జిల్లా కమిటీ సభ్యులు ఎలీషా,సింగారపు ప్రకాష్, కృష్ణ భవాని ది కుమార్,ఎలీషా చింత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెంచే విధంగా నిజాయితీగా పనిచేయాలి


**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**






తారంగాలు .క్రైమ్ రిపోర్టర్ ఉమ్మడి జిల్లా . పోలీసుల గౌరవ మర్యాదలు పెంపోందించే విధంగా నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తొలిసారి మడికొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో ఏర్పాటు సిసి కెమెరాల కంట్రోల్ రూంలోని సిసి కెమెరాల పనితీరు, స్టేషన్‌లోని వివిధ రికార్డు గదులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, స్టేషన్ పనీతీరుతో పాటు ,స్టేషన్ పరిధిలో ఏలాంటి నేరాలు జరుగుతాయి, ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారు, రోజు ప్రమాదాల సంఖ్య, పోలీస్ స్టేషన్ పరిధి, స్టేషన్ సిబ్బంది మొదల్కెన వివరాలను ఇన్స్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ ను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా నిజాయితీ పనిచేయాలని, ఫిర్యాదులుపై వేగంగా స్పందించాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో హన్మకొండ హైదరాబాద్ ప్రధాన రోడ్డు మార్గం వుండటం ద్వారా ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తూ చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట కాజీపేట ఏసిపి తిరుమల్, ఎస్. ఐ రాజ్ కుమార్ మడికొండ పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## హైవే పై ప్రమాదం మానవత్వం చాటుకున్న నల్లబెల్లి ఎస్ ఐ వి.గోవర్ధన్



నల్లబెల్లి/ ఏప్రిల్ 30 తరంగాలు: నర్సంపేట్ నియోజకవర్గం నల్లబెల్లి మండల పరిధిలోని శనిగరం క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారి పై వడ్లు ఎండబెట్టి ఉన్నా పరదాల వాహనం కి తట్టుకొని ద్విచక్ర వాహనంపై నల్లబెల్లి నుండి ముడుచెక్కలపల్లి వైపు వెళ్తున్న వాహనదారుడు వారి ఇద్దరు పిల్లలకి తీవ్ర గాయలు అయినాయి సమాచారం అందుకున్న నల్లబెల్లి ఎస్ ఐ వి.గోవర్ధన్ వెంటనే అతని వాహనం లో క్షతగాత్రులను నర్సంపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స కోసం తరలించాడు.

## ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రభంజనం





చెన్నారావుపేట ఏప్రిల్ 30 (తరంగాలు) బుధవారము విడుదల చేసిన ఎస్ఎస్ సి ఫలితాల్లో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 38 మందికి గాను 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ఊట్ల చైతన్య 529 మార్కులు, బి. శ్రీజ 504 మార్కులు, వెళిదె ఆకాష్ 500 మార్కులు సాధించారు.15 మందికి పైగా విద్యార్థులు 450 పైగామార్కులుసాధించారు.ఉత్తమ.ఫలితాలుసాధించినవిద్యార్థులను హెచ్ఎం తేజావత్ జయ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# సంపాదకీయం

## కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు !

మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ధి కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పోరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్దతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది.

కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువూసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్లు వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికలు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్దతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళ్లు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ధి అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది.ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు.

# పాలకులు మారిన ప్రభుత్వాలు మారినా, జర్నలిస్టుల బతుకులు మారడం లేదని

### టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య.....



సంగెం ఏప్రిల్ 30 (తరంగాలు) వరంగల్, హనుమకొండ జిల్లాల సంయుక్త నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం హనుమకొండ జిల్లాలోని తెలంగాణ గెజిటెడ్ ఆఫీస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. (టి డబ్ల్యూజెయు)143, జిల్లా నాయకులు అంతడుపుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 143 యూనియన్ కి చెందిన పలువురు జర్నలిస్టులు ఫెడరేషన్ లో కొత్తగా సభ్యత్వాలు తీసుకున్నారు. కొత్తగా సభ్యత్వాలు తీసుకున్న జర్నలిస్టులందరికీ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య స్వాగతం పలుకుతూ నూతన సభ్యులకు ఫెడరేషన్ సభ్యత్వ రసీదులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు మారిన ప్రభుత్వా లు మారినా కొన్ని సంవత్సరాల నుండి జర్నలిస్టుల బతుకులు మారడం లేదని అందుకు కారణం జర్నలిస్టు సంఘాల నాయకులే అని జర్నలిస్టులు గుర్తుంచుకోవాలని అన్నారు. పాలకుల అడుగులకు మడుగులొత్తడం వల్లే జర్నలిస్టుల సమస్యలను పక్కన పెట్టేస్తున్నారని స్వప్రయోజనాల కోసం సంఘాల నాయకులు జర్నలిస్టుల ప్రయోజనాలను పాలకుల వద్ద తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అక్రిడేషన్లు తగ్గించాలని చూస్తుందని దాన్ని ఒప్పుకునే ప్రసక్తి లేదని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చిన్న పత్రికలను అణగదొక్కిందని కేవలం పెద్ద పత్రికలను ప్రోత్సహిస్తూ వారికే అడ్వర్టైజ్మెంట్ లు కోట్లల్లో ఇస్తూ కొందరినే పెంచి పోషిం చిందని జర్నలిస్టుల్లో చీలికలు తెచ్చి నాటి బిఆర్ఎస్ జర్నలిస్టుల మధ్య ఐక్యమత్యాన్ని దెబ్బతీసిందని అన్నా రు. అదే పాలసీలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాటిస్తుందని అన్నారు. 17 నెలలు అవుతున్న జర్నలిస్టుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకునే పాపాన పోవడం లేదని అక్రిడేషన్ల గడువును పెంచుకుంటూ పోతుందని దీనివల్ల కొత్త జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యల సాధనకు పోరాడేది కేవలం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మాత్రమే అని ఇది జర్నలిస్టు సోదరులకు తెలిసే ఫెడరేషన్ పట్ల ఆకర్షితులై సభ్యత్వాల చేరికలు జరుగుతున్నాయని ఇది మంచి పరిణామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ హనుమకొండ జిల్లాల ఇన్చార్జి ఈ.చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్,రాష్ట్ర నాయకులు, పిల్లి రామ్ చందర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల విజయ్ కుమార్,వరంగల్ జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ.రాజు,వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల స్వామి దాస్,హన్మకొండ జిల్లా కార్యదర్శి పీ.గోపాల్, ,జిల్లా ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్,వరంగల్ జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కమిటీ సభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సహకార సంఘం ద్వారా ఐకేప్ సెంటర్లు ప్రారంభం**

**రైతులకు వరి పంటకు 500 బోనస్**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్**

చెన్నారావుపేట ఏప్రిల్ 30 (తరంగాలు) చెన్నారావుపేట మండలంలోని, పలు గ్రామాలలో, ఉప్పరపల్లి అక్కల్చడ కోనాపురం గ్రామంలో మంగళవారం చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చెన్నారావుపేట వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, సొసైటీ సీఈఓ చిట్టి రవి మాట్లాడుతూ:గ్రామ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగపర్చుకోవాలని, ధరరుల చేతిలో రైతులు మోసపోకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పంటను అమ్ముకొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కింటాకు బి గ్రేడ్ 2300 ఏ గ్రేడ్ 2320ం 500 బోనస్ తో కలుపుకొని 2820 అందుకోవాలని కోరారు.సొసైటీ ఫీల్డ్ ఆఫీసర్ మాసాడి రమేష్ మాట్లాడుతూ కోనాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ రైతులు అలాగే సమీప తండాల రైతులు సద్వినియోగపరచుకోవాలని, రైతులు సెంటర్ వద్ద వారికి కేటాయించిన స్థలాలలో ధాన్యం రాశులు పోయాలని, వాతావరణ మార్పుల ఆధారంగా రైతులు ధాన్యం రాశుల వద్ద అప్రమత్తంగా ఉండి ధాన్యంపై తడవకుండా పరదాలను కప్పుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శశి కుమార్, ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టే తిరుపతిరెడ్డి, మండల యువ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, పెరుమాళ్ళ మల్లారెడ్డి, గుల్లపల్లి రమేష్, మన్నుర్తి అన్వేష్, అడ్డగట్ల అశోక్, ఊడుగుల సాంబయ్య, మన్నుర్తి కోరయ్య, హనుమాన్ల ఉపేందర్ , మండ అంజయ్య, బొమ్మెర కొమ్మాలు,సొసైటీ డైరెక్టర్ ఎడ్ల నారాయణరెడ్డి-మంజుల, సొసైటీ ఫీల్డ్ ఆఫీసర్ మాసాడి రమేష్, ఎండి సలీం, జయేందర్ రెడ్డి, రాజుకుమార్, కోనాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మండల నరసింహరాములు, కాసుల తిరుమలేష్,







పురం మల్లయ్య, మండల నాయకులు రమేష్, శ్రావణ్, సంపత్ రెడ్డి, గ్రామ ప్రజలు కొమరయ్య, బాబురావు, స్వామి, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు

**కూలీలకు కనీస సౌకర్యాలు సున్నా- కూలీ గిట్టకున్నా తప్పని పని**

**ముందు జాగ్రత్తలు అవసమన్న అధికారులు**

హైదరాబాద్,ఏప్రిల్30: వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. దీనికి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఒక కారణమైతే.. అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం కారణంగా మవడం భారీ నష్టం సంభవిస్తోంది. గోదాములు, నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, చిన్న పరిశ్రమల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాల్స్, గోదాములు, తాత్కాలిక పందిర్లలో ఎక్కువ ప్రమాదాలు విద్యుదాఘాతంతో జరిగే అవకాశం ఉంది. పాఠశాలలు, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుని, అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలన్నారు. అధిక విద్యుత్తు వాడుతున్న పరిశ్రమలు వందల్లోనే ఉన్నాయి. వేసవిలో పరిశ్రమల్లో అజాగ్రత్త వహిస్తే భారీగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. ఇలాంటి సమయంలో మంటలు వ్యాపించకుండా జాగ్రత్త పడితే ప్రమాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని అగ్నిమాపక అధికారులు అన్నారు. ఈ వేసవిలో ఆయా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన వస్తువులు, రసాయనాలు, త్వరగా మండే స్వభావం ఉన్న పరిశ్రమలు తప్పని సరిగా జనావాసాలకు దూరంగా పారిశ్రామిక ప్రాంతాల్లో మాత్రమే స్థాపించాలి. పరిశ్రమల్లో యంత్రాలకు, సరకు, ముడి సరకు నిల్వలను వేర్వేరు గదుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు అగ్ని కీలలు పరిశ్రమ మొత్తం వ్యాపించక ముందే పొగను గుర్తించి హెచ్చరించే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. నిప్పును గుర్తించగానే ఇతర కార్మికులను హెచ్చరించేందుకు అలారం అందుబాటులో ఉంది. పరిశ్రమలో కప్పుల నుంచి నీటి జల్లులు కురిపించే పరికరాలు లభిస్తున్నాయి.

ఆయా పరిశ్రమలు లేదా సంస్థలు ఎండా కాలంలో ప్రమాదాల నివారణకు తగినంత నీరు, అగ్నిమాపక సాధనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

# ఎండల్లో ఉపాధి కార్మికులు అవస్థ

విజయవాడ,ఏప్రిల్30 ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎండలు తారెత్తిస్తున్నాయి. వడగాలులు ఉధృతంగా వీస్తున్నాయి. వేసవి తీవ్రత, వడగాల్పులతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడు తున్నారు. ఇళ్లకే పరిమితమైన ప్రజలు ఇప్పుడు ఎండలతో ఇంటినుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో ఉపాధి హామీ కార్మికులు ఎండలోనే పనులు చేస్తూ శ్రమను స్వేదంగా చిందిస్తున్నారు. వ్యవసాయ కార్మికుల వలసలను నివారించేందుకు వీలుగా ఈ ఏడాది వారికి కనీస పనిదినాలను కల్పించాలన్న లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నా ప్రత్యేక వసతులేమీ కల్పించడం లేదు. కూలీల రక్షణ చర్యలు తగిన రీతిలో లేవు. ప్రధానంగా మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. ఎవరైనా ప్రమాదానికి గురైనా, వేసవి తీవ్రతకు పడిపోయినా ప్రథమ చికిత్స చేసేందుకు తగిన జాగ్రత్తల్లేవు. పంట కాల్వల పనులు ఎక్కువగా చేయిస్తున్నారు. మళ్లీ ఎండలో వెళ్లి ఎండలో పనులకు రావడం కష్టంగా ఉందని కూడా కూలీలు వాపోతున్నారు. అధికారులు ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేయడం కష్టంగా ఉంది. పలుగులతో కాల్వలను తవ్వేందుకు ప్రయత్నించగా చాలా మంది మహిళా కూలీలు చేతులు బొబ్బలు ఎక్కుతున్నాయి.

తరంగాలు
Tharangalu Daily News Paper
గురువారం 1-5 -2025

# రాష్ట్రం లో శాంతి భద్రతలు అధ్వాన్నం

- బిసిఎం గారూ! అమరావతి
- భజన తగ్గించుకొని శాంతి భద్రతల పై దృష్టి పెట్టండి
- బిడాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లె : ఏప్రిల్ 28
రాష్ట్రం లో శాంతి భద్రతలు అధ్వాన్నం గా తయారయ్యాయని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి విరుచుకు పడ్డారు .సోమవారం వేంపల్లె లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం లో శాంతి భద్రతలు నానాటికీ తీసికట్టు నాగం భట్లు అన్నట్లు తయారయ్యాయన్నారు.
ఆడవాళ్ళకు, మగ వాళ్లకు, హిజ్రాలకు ఎవ్వరికీ రక్షణ లేదు. వేట కొడవళ్ళు వీరవిహారం చేస్తున్నాయ్.
మద్యం, డ్రగ్స్, గంజాయి,జూదం,బెట్టింగులు విచ్చలవిడిగా సాగుచున్నాయ్.నిన్న ఆదివారం పట్టపగలు కర్నూల్ జిల్లా, ఆలూరు అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త,మాజీ జెడ్ పి టి సి సభ్యులు చిప్పగిరి లక్ష్మి నారాయణను టిప్పర్ తో ఢీ కొట్టి వేట కొడవళ్ళతో నరికి చంపారు.
ఏప్రిల్ 22 న ప్రకాశం జిల్లా,నాగులుప్పలపాడు మండలం,అమ్మనబ్రోలు కు చెందిన టిడిపి నేత వీరయ్య చౌదరిని ప్రత్యర్థులు చంపారు.
11-3-2025 న విజయనగరం జిల్లా లో దేవి అనే ఒక %బా×% ని ఒక యువకుడు మద్యం మత్తులో జుట్టు పట్టుకొని లాగాడు.8-2-2025 న ప్రకాశం జిల్లా దొనకొండ మండలం,ఇండ్ల చెరువు గ్రామం లో మద్యం మత్తులో మరియ దాస్ తన తండ్రి యేసును రంపం తో కోసి చంపాడు.24-1-2025 న ఆలూరు మండలం,అరికెర గ్రామం లో ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను కండ్లల్లో కారం చల్లి వేట కొడవళ్ళతో నరికి చంపారు.6-1-2025 న పులివెందుల నియోజకవర్గం, తోండూర్ మండలం, తుమ్మల పల్లి గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డి మద్యం మత్తులో భార్య శ్రీలక్ష్మిని ,కుమార్తె గంగోత్రిని నరికి చంపాడు.
ఇలా చెప్పుకుంటూ పోతే కొండవీటి చాంతాడు అవుతుంది.నేర చరిత్ర గల ఎమ్మెల్యే లలో ఆంధ్ర ప్రదేశ్ నెంబర్ 1 స్థానం లో ఉంది.79 శాతం మంది %మీూా% లకు నేర చరిత్ర ఉంది.పరిస్థితి ఇలా వుంటే అంతా బాగుంది,స్వర్ణాంధ్ర,సంతోష ఆంధ్ర, సంపద ఆంధ్ర అంటూ ముఖ్య మంత్రి డైలాగులు చెబుతున్నారు.ఇప్పటికైనా డైలాగులు మానుకొని, అమరావతి భజన తగ్గించుకొని శాంతి భద్రతల మీద



దృష్టి సారించాలని తులసి రెడ్డి సూచించారు.లక్ష్మి నారాయణ ను చంపిన వారిని పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## గాయపడిన వేముల కన్వీనర్ బ్రహ్మయ్య ను పరామర్శించిన

### జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి.



వేంపల్లె: ఏప్రిల్ 28
ఇటీవల జారి కింద పడిన ప్రమాదంలో గాయపడిన వేముల మండలం టీడీపీ కన్వీనర్ చిట్టిబోయిన బ్రహ్మయ్య ను జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి, పులివెందుల సర్పంచ్ ల సంఘం అసోసియేషన్ తాలుకా అధ్యక్షులు బోగ్గుల భాస్కర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. కాలు జారి కింద పడిన ప్రమాదంలో కుడికాలు పాదం వద్ద నరం తెగడంతో కడప హాస్పిటల్ లో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వేలూరు స్విమ్స్ ఆసుపత్రిలో రెండు నెలలు చికిత్స పొందారు. అనంతరం తన స్వగ్రామం అయిన కొత్త పల్లె కు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న సింగారెడ్డి జయరామిరెడ్డి, బొగ్గుల భాస్కర్ రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తగిన విశ్రాంతి తీసుకోవాలని వారు సూచించారు. తొందరగా కోలుకొని తిరిగి మీ సేవలు టిడిపి పార్టీకి అందించాలని వారు తెలిపారు. కన్వీనర్ బ్రహ్మయ్య ను పరామర్శించిన వారిలో వేంపల్లె టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, మహేష్, వేమనరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయండి

### - బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు



వేంపల్లె: ఏప్రిల్ 28
క్షేత్రస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు సూచించారు. సోమవారం విజయవాడలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్, కార్యదర్శి అరకట వేముల హరి నారాయణ లు ఎమ్మెల్సీని సత్కరించారు. దేశ ప్రయోజనాలను, వికసిత భారత్ ని దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ సూచించారన్నారు. ఏపి రాజధాని అమరావతి అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియజేసినట్లు వారన్నారు. అలాగే వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై ముస్లిం సోదరులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని, ఈ చట్టం గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహి చాలని ఎమ్మెల్సీ తెలిపారన్నారు.

## క్రీడలతో తమ గుర్తింపు సాధించాలి

### - టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి



వేంపల్లె: ఏప్రిల్ 28
క్రీడలతో యువత తమ గుర్తింపు సాధించుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి లు అన్నారు. సోమవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నాగిశెట్టి సునీల్ ఆధ్వర్యంలో వేంపల్లె ప్రీమియర్ లీగ్- 4 క్రికెట్ టోర్నమెంట్ పోటీలను వారు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమని, దీంతో మానసిక ఒత్తిడి, క్రమశిక్షణ, అంకిత భావం పెరుగుతాయని చెప్పారు. అలాగే క్రీడలతో తమ ప్రతిభను చూపాలని కోరారు. ఈ ప్రీమియర్ లీగ్ పోటీల్లో పది జట్లు పాల్గొనేందుకు వచ్చాయి. గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ ప్రైజ్ మనీ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, నాయకులు వేమాకుమార్, మహమ్మద్, మడక శ్రీను, పీరా తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలి.

### డిఆర్వో విశ్వేశ్వర నాయుడు





.కడప, ఏప్రిల్ 28 :
ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన స్పందించి.నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా రెవెన్యూ విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు డిప్యూటీ కలెక్టర్ల లతో కలిసి.ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కార నివేదికలు పంపాలన్నారు.ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి,అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని.ఒంటిమిట్ట మండలం నరవకాటిపల్లె గ్రామం నుండి షేక్ గఫార్ రహిమాన్.ఇంటి స్థలానికి ప్రాసెసింగ్ సర్టిఫికెట్ కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారికి అభ్యర్తించారు.కమలాపురం మండలం అప్పాయపల్లె నుండి ఎం. మునీర్ అహ్మద్.సర్వే నెం. 847/ఎ లోని 4.79 ఎకరాల భూమి.రెవెన్యూ ఆన్ లైన్ రికార్డుల్లో.ఇండోమెంట్ భూమిగా చూపిస్తోందని, రికార్డులను సవరించి న్యాయం చేయాలని డిఆర్వోకు నిన్నవించారు.కడప నగరం ప్రకాష్ నగర్ కు చెందిన టి. నారాయణ రెడ్డి.తనకు చెందిన ఇంటి స్థలాన్ని ఇతరులు ఆక్రమించి, అక్రమంగా గేటును కూడా ఏర్పాటు చేశారని అధికారులు కల్పించుకుని న్యాయంచేయాలని.డిఆర్వోకు అభ్యర్తించారు.సికే దిన్నె మండలం మామిళ్లపల్లెకు చెందిన కృష్ణా రెడ్డి.తనకు ఎలాంటి భూమి సంబందిత ఆస్తులు లేవని, కానీ ఆన్లైన్.లొంతనపెరు మీద భూమి ఉన్నట్లు చూపుతోందని,తద్వారా తన కిమారుడికి ప్రభుత్వ ఉపకారవేతనం. అందకుండా పోయిందని.ఆన్ లైన్ లో తనపేరుతో ఉన్న రికార్డు వివరాలను తొలగించాలని కె డబ్ల్యూ.కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు,వెంకటపతి,జెడ్పి సీఈవో ఓబులమ్మ, మెప్మా పీడి కిరణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

## ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

### జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్





కడప ఏప్రిల్ 28 " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 175 పిటీషన్లు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి డి ఆర్ ఎస్)కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులనుఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు

## "రాజంపేట బద్వేలు సబ్ జైలుల విజిట్:"







ఏప్రిల్ 28 28-04-2025 వ తేదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాను సారంగా, డాక్టర్ సి.యామిని,చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు రాజంపేట మరియు బద్వేల్ సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ల ప్రాధాన్యతను తెలియజేశారు,జైలు లోపల ఖైదీల హక్కులు,ఉచిత న్యాయ సహాయము,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమును వివరించారు. ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను,ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు,ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు,జైళ్లలో బాల నేరస్తులు ఉంటే గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం మొదలగు అంశాలను వివరించారు.అనంతరం జైలు పరిసరాలను,టాయిలెట్లను,వంట గదిని,వసతి గదులను,పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది.లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది.ఏవైనా సమస్యలుంటే రాజంపేట మండల న్యాయ సేవా సమితిని,బద్వేలు మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చును అన్నారు.ఈ కార్యక్రమంలో కడప ట్రైనీ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ ఎం.ఆశా ప్రియ,రాజంపేట మరియు బద్వేల్ సబ్ జైలుల సూపర్డెంట్ లు,ప్యానల్ న్యాయవాదులు,పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.




# స్వల్ప లాభంతో సరి

ముంబై: ప్రామాణిక ఈక్విటీ సూచీలు వరుసగా రెండో రోజు లాభపడ్డాయి. మంగళవారం ఆరంభ ట్రేడింగ్‌లో 442 పాయింట్లకు పైగా పుంజుకున్న సెన్సెక్స్.. చివరి వరకు అదే జోరును కొనసాగించలేకపోయింది. రోజంతా తీవ్ర ఒడిదుడుకులకు లోనైనప్పటికీ, 70.01 పాయింట్ల స్వల్ప లాభంతో 80,288.38 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 7.45 పాయింట్ల పెరుగుదలతో 24,335.95 వద్ద ముగిసింది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. అయితే, రిలయన్స్, ఇన్ఫోసిస్, టీసీఎస్ వంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్లతో పాటు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫఐఐ) పెట్టుబడులు మార్కెట్‌కు మద్దతుగా నిలిచాయి.




# గూగుల్ పే ద్వారా రూ.12 లక్షల వరకు లోన్స్..

ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసర ఖర్చులతో అనేక మంది కూడా ఆర్థిక ఒత్తిడికి లోనవుతుంటారు. ఈ క్రమంలో లోన్స్ తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తారు. ఇలాంటి సందర్భాల్లో గూగుల్ పే ద్వారా ఈజీగా రూ.12 లక్షల వరకు లోన్స్ తీసుకునే ఛాన్సుంది. అది ఎలా అనేది ఇక్కడ చూద్దాం.ప్రస్తుత జీవనశైలిలో అనేక మందికి ఆర్థిక అవసరాలు క్రమంగా పెరుగుతున్నాయి. సేవింగ్స్ చేసే ధోరణి క్రమంగా తగ్గుతోంది. ఇలాంటి క్రమంలో ఏదైనా పెద్ద మొత్తంలో నగదు కావాలంటే లోన్స్ కోసం అనేక యాప్స్ ఉపయోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి వారికి గూగుల్ పే (%ఘఎ%) ఈజీగా లోన్స్ అందిస్తోంది. రూ.30,000 నుంచి రూ.12 లక్షల వరకు లోన్లు తీసుకునే అవకాశం ఇస్తోంది. అయితే గూగుల్ పే నేరుగా రుణాలను అందించదు. భారతదేశంలోని ప్రముఖ బ్యాంకులతో భాగస్వామ్యం ద్వారా తక్షణ వ్యక్తిగత రుణాలను అందిస్తోంది.

**వడ్డీ రేటు 10.50% నుంచి**




ఈ క్రమంలో బ్యాంకు శాఖల చుట్టూ తిరిగే పనిలేకుండా గూగుల్ పే ద్వారా ఈజీగా లోన్స్ తీసుకోవచ్చు. తక్కువ డాక్యుమెంటేషన్‌తో వీటిని ఈజీగా పూర్తి చేసుకోవచ్చు. ఈ రుణాలు ప్రత్యేకంగా తక్షణ అవసరాల కోసం రూపొందించబడ్డాయి. పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, టూర్లు లేదా అప్పటికప్పటి ఖర్చులు ఏవైనా కావచ్చు. మీర నుంచి రుణం తీసుకుంటే 10.50% నుంచి 15% వరకు వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. మీ క్రెడిట్ స్కోరు ఆధారంగా వడ్డీ రేటు నిర్ణయించబడుతుంది.


# ఐపీఎల్?కు ధోనీ గుడ్? బై చెప్పే సమయం వచ్చేసింది



చెన్నై సూపర్ కింగ్స్ సీనియర్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ 43ఏళ్ల వయసులోనూ కెప్టెన్?గా వ్యవహరిస్తున్నాడు. అయితే ధోనీ ఐపీఎల్? రిటైర్మెంట్?పై ఇప్పటికే అనేక సార్లు చర్చ జరిగింది. ఇదే ఆఖరి సీజన్ అంటూ గత రెండేళ్లుగా ధోనీ ఐపీఎల్ కెరీర్?పై ప్రచారం సాగుతోంది. కానీ, ఆ ప్రచారాలను కొట్టిపారేయడం, మళ్లీ కొత్త సీజన్?లో ధోనీ బరిలోకి దిగడం మామూలు విషయమైంది. తాజాగా అతడి ఐపీఎల్ కెరీర్?పై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అడమ్ గిల్?క్రిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్?కు ధోనీ గుడ్? బై చెప్పే సమయం వచ్చేసిందని గిల్ క్రిస్ట్ అభిప్రాయపడ్డాడు. 2025 సీజన్ తర్వాత ఐపీఎల్?కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలని అన్నాడు. క్రికెట్?కు, ఐపీఎల్?కు ధోనీ ఒక ఐకాన్ లాంటి వాడని చెప్పిన గిల్లీ, ఇందులో అతడు కొత్తగా నిరూపించ కోవాల్సిందేమీ లేదని పేర్కొన్నాడు.'క్రికెట్?లో ధోనీ కొత్తగా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. ఫ్యూచర్?లో ఏం చెయ్యాలో అతడికి తెలుసు. కానీ, వచ్చే ఏడాది ధోనీ ఐపీఎల్ బరిలోకి దిగాల్సిన అవసరం లేదు. ధోనీ నువ్వు ఓ ఛాంపియన్, వరల్డ్? క్రికెట్?కు ఐకాన్?లాంటి వాడివి. లవ్? యూ' అని గిల్?క్రిస్ట్ పంజాబ్?తో మ్యాచ్ ముంగిట అన్నాడు.అయితే పలుమార్లు తన రిటైర్మెంట్ ప్రస్తావన రావడం వల్ల స్వయంగా ధోనీయే ఇటీవల దీనిపై స్పందించాడు. ఇప్పట్లో రిటైర్మెంట్ ప్రకటించేది లేదని అన్నాడు. 'ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేను ఇంకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి ఆలోచిస్తా. ప్రస్తుతం నాకు 43ఏళ్లు. జులైలో నా ఏజ్ 44ఏళ్లు వస్తాయి.

# ఇంగ్లాండ్ పర్యటనకు బోర్డు ప్లాన్

## రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లపై దృష్టి



ఐపీఎల్ 2025 ముగిసిన తర్వాత, టీం ఇండియా ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు బీసీసీఐ సన్నాహాలు ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్, దానికి ముందు జరిగే ఇండియా 'ఎ' పర్యటన కోసం బోర్డు ఆటగాళ్ల పేర్లను సిద్ధం చేసింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, రోహిత్ శర్మ ఇండియా 'ఏ', టెస్ట్ జట్ల కోసం ఎంపిక చేసిన దాదాపు 35 మంది ఆటగాళ్ల షార్ట్‌లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాడు. టెస్ట్ జట్టులో అతని స్థానం గురించి ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇంత ముఖ్యమైన పర్యటనలో అతన్ని కెప్టెన్సీ నుంచి తొలగించడానికి జట్టు సిద్ధంగా ఉందో లేదో సెలెక్టర్లు, బోర్డు ఇప్పటికీ ఖచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు తెలుస్తోంది. బోర్డు ఇంగ్లాండ్ పర్యటనను ప్లాన్ చేయడం ప్రారంభించింది. మే రెండవ వారం నాటికి సెలెక్టర్లు జట్లను ఎంపిక చేసే అవకాశం ఉంది. సెలెక్టర్లకు అతిపెద్ద తలనొప్పి ఏమిటంటే, 5 లేదా 6వ స్థానంలో స్థిరమైన మిడిల్ ఆర్డర్ టెస్ట్ బ్యాట్స్‌మన్‌ను కనుగొనడమే. ఈ స్థానానికి సెలెక్టర్లు రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లను చూస్తున్నారంట. మే 25న ఐపీఎల్ ముగిసిన వారం తర్వాత ప్రారంభం కానున్న ఇండియా 'ఎ' సిరీస్‌లో వీరిద్దరినీ రంగంలోకి దింపే ఛాన్స్ ఉంది. ఆసక్తికరంగా, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్‌లను ఇంకా షార్ట్‌లిస్ట్‌లో చేర్చలేదంట. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం- ఈ సిరీస్ సమయంలో బలమైన కెప్టెన్ అవసరమని బోర్డు భావిస్తున్నందున రోహిత్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఇది ఆస్ట్రేలియా పర్యటన వలె కష్టంగా ఉండే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో సర్ఫరాజ్ ఖాన్ సామర్థ్యంపై జట్టు యాజమాన్యం చాలా తక్కువ నమ్మకం చూపించింది. నాయర్, పాటిదార్ రెడ్ బాల్ ఆటగాళ్ళు, మంచి ఫామ్‌లో ఉన్నారు. వీరిలో కనీసం ఒకరు ఇండియా 'ఎ' జట్టులో ఉంటారని భావిస్తున్నారు. అయ్యర్ విషయానికొస్తే, టెస్ట్ క్రికెట్‌లో అతని పేలవమైన ప్రదర్శన ఆధారంగా గత సంవత్సరం అతనిని తొలగించారు. తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు.

# కుల్దీప్, రింకూ 'చెంపదెబ్బ' కాంట్రవర్సీ..

ఐపీఎల్ అంటే ఉత్కంఠ మ్యాచ్?లే కాదు, కాంట్రవర్సీలకు కేరాఫ్ అడ్రస్. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత సీజన్?లోనూ దిల్లీ క్యాపిటల్స్- కోల్?కతా నైట్?రైడర్స్? మ్యాచ్?లో అనూహ్య ఘటన జరిగింది. ఈ మ్యాచ్ అనంతరం దిల్లీ ప్లేయర్ కుల్దీప్, కేకేఆర్ ఆటగాడు రింకూ సింగ్?ను రెండుసార్లు చెంపపై కొట్టాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కుల్దీప్ చర్యలపై నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం అని కామెంట్ చేస్తున్నారు.ఈ క్రమంలో దిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తాజాగా ఈ కాంట్రవర్సీకి చెక్ పెట్టింది. ఈ ఇద్దరూ కలిసి ఉన్న వీడియో ఒకటి షేర్ చేసింది. ఈ వీడియోలో రింకూ- కుల్దీప్ హార్ట్ సింబల్స్?తో కెమెరాకు ఫోజు ఇస్తూ సరదాగా మాట్లాడుకుంటున్నారు. అంతేకాకుండా ఈ వీడియోకు ఓన్లీ ప్యార్ (ప్రేమ) అంటూ దిల్లీ క్యాపిటల్స్? క్యాప్షన్ కాసుకొచ్చింది. దీంతో నెటిజన్లు కూల్ అవుతున్నారు.మ్యాచ్ ముగిసిన తర్వాత కుల్దీప్- రింకూ సహా ఇతర ప్లేయర్లు కలిసి స్టేడియంలో మాట్లాడుకుంటున్నారు. అప్పటిదాకా నవ్వుతూ సరదాగా మాట్లాడిన కుల్దీప్ ఉన్నట్టుండి రింకూపై ఓ చెంప దెబ్బ వేశాడు. ఏం జరిగిందో తెలియని కోల్‌కతా ప్లేయర్ రింకూ



ఆశ్చర్యానికి లోనయ్యాడు. అయినప్పటికీ ఈ విషయాన్ని తాను ఫన్నీగానే తీసుకున్నాడు. అయితే వెంటనే కుల్దీప్ మరోసారి కొట్టడం వల్ల రింకూ అసహనానికి లోనైనట్లు ఆ విడియోలో కన్పించింది.కాగా, మ్యాచ్ విషయానికొస్తే కోల్?కతా 14 పరుగుల తేడాతో నెగ్గింది. 205 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిల్లీ ఓవర్లన్నీ ఆడి 190-9 పరుగులకే పరిమితమైంది. ?డూప్లెసిస్ (62), అక్షర్ పటేల్ (43) రాణించారు. చివర్లో విప్రజ్ నిగమ్ (39) పోరాడినా ఫలితం దక్కలేదు. కేకేఆర్ బౌలర్లలో సునీల్ నరైన్ 3, వరుణ్ చక్రవర్తి 2, అనుకుల్ రాయ్, వైభవ్, రస్సెల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కోల్?కతా 20 ఓవర్లలో 204-9 స్కోర్ చేసింది. రఘువంశీ (44), రింకూ సింగ్ (36) రాణించారు. గుర్బాజ్ (26), నరైన్ (27) వేగంగా ఆడారు.

# అఫ్రిది వ్యాఖ్యలపై చలరేగిన వివాదం



సోషల్ మీడియాలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది- టీమ్ఇండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ మాటల యుద్ధం వైరల్‌గా మారింది. 2025 ఏప్రిల్ 22న జమ్మూ- కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై అఫ్రిది భారత సైన్యం గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది.దాడి తర్వాత అఫ్రిది ఒక పాకిస్థాన్ న్యూస్ ఛానెల్‌లో వింత వాదన చేశాడు. భారత సైన్యం తమ సొంత ప్రజల మరణాలకు పరోక్షంగా బాధ్యత వహించిందని, ఈ ఘటనకు సైన్యం ఆ ప్రాంతంలో లేకపోవడమే కారణమని అన్నాడు. కశ్మీర్‌లో 800,000 మంది సైన్యం ఉన్నప్పటికీ, వారు దాడిని నిరోధించడంలో విఫలమయ్యారని పేర్కొన్నాడు. భారతదేశం తరచుగా ఇటువంటి ఘటనలకు ఆధారాలు లేకుండా పాకిస్థాన్‌ని నిందిస్తుందని, భారతదేశంలో పటాకులు పేలినా, పాకిస్థాన్‌ని నిందిస్తారని అఫ్రిది ఆరోపించాడు. అతడి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ క్రమంలోనే శిఖర్ ధావన్ స్పందించాడు. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' కథనాన్ని ఉటంకిస్తూ, నిరాధారమైన ప్రకటనలు చేయడం మానేయమని సూచించాడు. ధావన్ 1999 కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్‌పై భారతదేశం సాధించిన విజయాన్ని గుర్తు చేశాడు. 'కార్గిల్ మే భీ హరయా థా,.ఈ వ్యాఖ్య 2019లో భారత వైమానిక దళ పైలట్ అభినందన్ వర్ధమాన్‌ను పాకిస్థాన్ బంధించిన ఘటనను సూచిస్తూ చేసిన అవమానంగా అనిపించింది. అప్పుడు విచారణ సమయంలో, అభినందన్ ప్రశాంతంగా 'టీ అద్భుతంగా ఉంది' అని అన్నాడు.

# జైలర్-2లో రజనీతో బాలయ్య


## కోలీవుడ్‌లో తాజా చర్చ

జనీకాంత్ జైలర్ సినిమాలో అనేకమంది స్టార్ నటులు తారసపడతారు. మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులు ఇందులో కనిపిస్తారు. ఇప్పుడు జైలర్-2 తెరకెక్కుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కూడా నటించబోతున్నారన్న వార్త బాలయ్య అభిమానుల్లో జోష్ నింపింది. రజనీకాంత్ ,బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2' మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు- తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, జాకీష్రాఫ్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్. జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్లు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. ఇప్పుడు నెల్సన్ ఆ పని పూర్తి చేసినట్లు తెలుస్తోంది.



# రజనీ సార్ ..సలహాలు పాటిస్తున్నా

## విక్టరీ వెంకటేశ్ ఆసక్తికర వ్యాఖ్య



విక్టరీ వెంకటేశ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో ఉన్నాడు. మొన్ననే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మంచి హిట్ కొట్టాడు. దాని తర్వాత త్రివిక్రమ్ తో సినిమా చేస్తారనే ప్రచారం ఉంది. అయితే తాజాగా ఆయన ఓ ఇంట ర్వ్యూలో పాల్గొని ఆసక్తికర విషయా లను పంచుకున్నారు. నేను మొదటి నుంచి ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తాను. తమిళ స్టార్ హీరో రజినీకాంత్ కూడా ఇలాగే ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తుంటారు. నేను సినిమాల్లోకి వచ్చిన మొదట్లో రజినీకాంత్ తో ఎక్కువగా మాట్లాడేవాడిని. ఆయన మా నాన్న గారితో కూడా సినిమాలు చేశారు. నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఆయన నాకు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ టైమ్ లో మన పోస్టర్లు కట్టారా.. కటౌట్లు- పెట్టారా అనేవి ఆలోచించొద్దు. మన ముఖం పోస్టర్లలో సరిగ్గా కనిపిస్తుందా అనేది కూడా పట్టించుకోవద్దు. మంచి సినిమాలు చేయి. అవే నిన్ను జనాల్లోకి తీసుకెళ్తాయని చెప్పారు. అందుకే నేను అప్పటి నుంచి పబ్లిసిటీ-గురించి పెద్దగా పట్టించుకోను. ఈ పోస్టర్లు, కటౌట్ల జోలికి వెళ్లను. కేవలం మంచి సినిమాలు చేయాలని మాత్రమే ఆలోచిస్తుంటాను. అదే నన్ను సక్సెస్ చేసిందని అనుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చారు వెంకటేశ్.

# నాని హిట్ మూవీకి టిక్కెట్ల రేట్లు పెంపు

నేచురల్ స్టార్ నాని నటించిన హిట్-3 మే1 న గురువారం రిలీజ్ కాబోతోంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో వస్తున్న మూడో సినిమా. ఇప్పటికే వచ్చిన రెండు పార్టులు మంచి హిట్ అయ్యాయి. అందుకే మూడో పార్టు మీద అంచనాలు పెరుగుతున్నాయి. పైగా ఎన్నడూ లేనంతగా ఇందులో వైలెంటిక్ పాత్రలో నటిస్తున్నాడు నాని. ఇప్పటికే వచ్చిన టీజర్, ట్రైలర్ అంచనాలను పెంచేశాయి. దీంతో మూవీ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ టికెట్ల రేట్లు పెంచిన తర్వాతనే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయాలని మూవీ టీమ్ ప్లాన్ చేస్తోంది. తాజాగా ఏపీ ప్రభుత్వం మూవీ టీమ్ కు గుడ్ న్యూస్ చెప్పింది. టికెట్ల రేట్లను పెంచుతూ జీవో విడుదల చేసింది. సింగిల్ స్క్రీన్లలో రూ. 50, మల్టీప్లెక్స్ లలో రూ. 75 వరకు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది. జీఎస్టీతో కలిపి ఈ ధరలను పెంచింది. మూవీ విడుదలైన తేదీ నుంచి వారం వరకు ఈ ధరలు ఉంటాయి.



ఆ తర్వాత మామూలు ధరలకే టికెట్లు- అందుబాటు-లో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవానికి జీవో నిన్ననే వస్తుందని అంతా అనుకున్నారు. కానీ అనుకోని కారణాలతో ఆలస్యం అయింది. ఇప్పుడు జీవో రావడంతో మూవీ అడ్వాన్స్ బుక్ మై షోలో ఓపెన్ అయ్యాయి. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో దీన్ని తెరకెక్కించారు. ఇటు తెలంగాణలో మాత్రం టికెట్ల రేట్లు పెంచట్లేదు.


# ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా

కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తించిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసిందీ బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు. అయితే విజయ్ సేతుపతితో టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ మూవీని ఎ÷-లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ కోసంఈ కేరళ కుట్టీ-ని తీసుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ అదేం లేదని పూరి టీ-ం క్లారిటీ- ఇచ్చింది. సో ప్రస్తుతం నివేదా చేతిలో సినిమాలేవీ లేవనే చెప్పాలి. ఒకప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఇప్పుడు ఒక్క సినిమా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉం-టె- 35 సినిమా కోసం బరువు పెరిగిన నివేదా ప్రస్తుతం బరువు తగ్గే



పనిలో ఉంది అందుకే సినిమాలు చేయట్లేదు అనే టాక్ కూడా వినిపిస్తోంది.

శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత నటిగా వైవిధ్యమైన పాత్రలతో



అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైంది. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీ-న్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తానని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు. సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల 'శుభం'ని తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు ట్రైలర్ ఆధారంగా అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లు-గా ప్రవర్తించడం..

**నిర్మాతగా వైవిధ్యమైన కథలు ఎంచుకుంటా**



# భారీ బడ్జెట్ చిత్రాలతో లాభం లేదు

## గతానుభవాలతో అడుగేస్తున్న మోహన్ లాల్

భారీ బడ్జెట్ అండ్ ప్రయోగాత్మక చిత్రాలు చేసి దెబ్బతిన్నాడు మోహన్ లాల్. మాల్కోటై వాలిబన్, దర్శకత్వం వహించిన బర్రోజ్ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలయ్యాయి. బర్రోజ్ ఒక్కటే వంద కోట్లకు పైగా నష్టాన్ని తెచ్చిపెట్టింది. రూ. 150 కోట్ల పెట్టి బొమ్మ తీస్తే రూ. 20 కోట్లను కూడా రాబట్టుకోలేకపోయింది. ఈ రెండు ఫ్లాపులతో కాస్తంత తడబడిన మాలీవుడ్ స్టార్ హీరోను మళ్లీ ట్రాక్ ఎక్కించింది లూసిఫర్ 2 ఎంపురన్.మార్చి 27న రిలీజైన ఎంపురన్ ఓవరాల్‌గా రూ. 260 కోట్లకు పైగా కలెక్ట్ చేసి మాలీవుడ్ చరిత్రలోనే హయ్యెస్ట్ గ్రాసర్ గా సరికొత్త రికార్డును సృష్టించింది. ఇప్పుడు లేటెస్ట్‌గా నెల రోజుల గ్యాప్‌లోనే వచ్చిన తుడరుమ్ కూడా హిట్ కొట్టేసింది. 15 ఏళ్ల తర్వాత లాలట్టన్‌తో జోడీ కట్టింది సీనియర్ బ్యూటీ- శోభన. దృశ్యం తరహాలోనే ఇది కూడా ఫ్యామిలీ అండ్ రివేంజ్ డ్రామాగా తీసుకువచ్చాడు డైరెక్టర్ తరుణ్ మూర్తి. ఏప్రిల్ 25న రిలీజైన తుడరుమ్ దూసుకెళుతోంది. ఇప్పుడు వంద కోట్ల క్లబ్‌లోకి జాయిన్ అవుతోంది. ఎంపురన్, తుడరుమ్ హిట్లతో మాల్కో-టై వాలిబన్, బర్రోజ్ లెక్కలు సరిచేసినట్లయ్యింది మోహన్ లాల్. ప్రయోగాల కంటే సింపుల్ ఫ్యామిలీ మ్యాన్ గెటప్‌లోనే కోట్లు